మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 24-11-2025 | సంపుటి : 14 | సంచిక :168 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 24-11-2025 | Volume :14 | Issue:168 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




# "టీజి రైజింగ్-2047"

## ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ దిగ్గజాల సమ్మిట్

## తెలంగాణ కలల బ్లూప్రింట్ ఆవిష్కరణ!

**హైదరాబాద్, నవంబర్ 23 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం, ఈ సమ్మిట్‌కు సంబంధించి పలు విషయాలపై అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నత ప్రమాణాలతో ఈ సమ్మిట్‌ను నిర్వహించాలని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల ప్రతినిధులు, అంబాసిడర్లు ఈ సమ్మిట్‌లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. సమ్మిట్‌కు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాస్‌లు లేకుండా ఎవరు ఎంట్రీ కావడానికి వీలు లేదని, సమ్మిట్‌కు సంబంధం లేని వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. శాఖల వారీగా పకడ్బందీగా అధికారులకు ఎంట్రీ ఉంటుందని వెల్లడించారు. ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తానని చెప్పుకొచ్చారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బంది రాకూడదని చెప్పారు. బందోబస్తుకు వచ్చే పోలీస్ సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సమ్మిట్‌కు హాజరయ్యే మీడియాకు కూడా తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనుంది. ఈ సదస్సుకు దేశ విదేశాల నుండి సుమారు రెండు వేల మంది ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడం ఈ సమ్మిట్ ముఖ్య ఉద్దేశం. అంతర్జాతీయ స్థాయిలో తన విజన్, పాలసీలను ప్రదర్శించడానికి ఈ సమ్మిట్ ఒక ముఖ్య వేదికగా కానుందని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది.

## తెలంగాణ మంత్రులకు

# సైబర్ షాక్

## వాట్సాప్ మీడియా గ్రూప్స్ హ్యాక్




2 లో

**హైదరాబాద్, నవంబర్ 23 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ రాష్ట్రంలో సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఎన్ని పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నా.. రకరకాల మోసపూరిత విధానాలను అనుసరిస్తూ సవాలు విసురుతున్నారు. తాజాగా.. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) గ్రూపుతో సహా పలువురు రాష్ట్ర మంత్రుల వాట్సాప్ మీడియా గ్రూపులను లక్ష్యంగా చేసుకుని హ్యాక్ చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ సైబర్ దాడిలో కేటుగాళ్లు అనుసరించిన విధానం తెలివైనదిగా ఉంది. వారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) పేరును.. ఆధార్ అప్‌డేషన్ పేరును అడ్డుపెట్టుకున్నారు. మంత్రులు, జర్నలిస్టులు సభ్యులుగా ఉన్న గ్రూపుల్లోకి ప్రవేశించి.. ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని సూచిస్తూ ప్రమాదకర ఏపీకే ఫైల్స్‌ను షేర్ చేశారు. తొలుత ఓ జర్నలిస్టుకు సంబంధించిన ఫోన్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళు.. ఆ ఫోన్ ద్వారానే ముఖ్యమంత్రి కార్యాలయం గ్రూపు, డిప్యూటీ సీఎం గ్రూపులు, మంత్రుల అధికారిక గ్రూపులు వంటి అత్యంత కీలకమైన మీడియా సంబంధిత వాట్సాప్ గ్రూపులను ప్రభావితం

## తెలుగు ఖ్యాతిని పతాక స్థాయికి చేర్చిన

# అంధ బాలిక..



**ఇంటర్నెట్ డెస్క్:** మొన్నటివరకూ మహిళల వన్డే ప్రపంచ కప్ గెలిచిన సభ్యుల్లో తెలుగమ్మాయి శ్రీ చరణి ఉండటం పట్ల తెలుగు ప్రజలు ఎంతగానో గర్వపడ్డారు. ఇప్పుడు అదే తరహాలో మరో తెలుగమ్మాయి అదరగొడుతోంది. తొలిసారి నిర్వహించిన అంధ మహిళల క్రికెట్ టీ20 ప్రపంచ కప్‌లో తానూ సభ్యురాలై తెలుగు ఖ్యాతిని పతాక స్థాయికి చేర్చింది. ఆమే.. పాంగి కరుణ కుమారి. ఓ 15 ఏళ్ల బాలిక సాధించిన ఈ ఘనత పట్ల మరోసారి ఇరు తెలుగు రాష్ట్రాలు గర్వపడుతూ.. ఆమెకు హ్యాట్సాఫ్ చెబుతున్నాయి.

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు డెడ్‌లైన్..

# తుమ్మిడిహెట్టి డీపీఆర్‌పై వేగం!

**హైదరాబాద్, నవంబర్ 23 (నమస్తే హైదరాబాద్) :** నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాధాన్య ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. ఈ నెల 26వ తేదీలోపు అన్ని ముఖ్యమైన ప్రాజెక్టుల స్టేటస్ రిపోర్టును సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో కాళేశ్వరం, తుమ్మిడిహెట్టి వంటి కీలక ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. రాష్ట్రంలో నీటి వనరుల సద్వినియోగం, రైతులకు సాగునీరు అందించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు డిజైన్ కన్సల్టెంట్ ఎంపిక ప్రక్రియను వచ్చే నెల 5వ తేదీలోపు పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ మూడు



బ్యారేజీలు గతంలో ఎదురైన సాంకేతిక సమస్యలను పరిష్కరించి, వాటిని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని అన్నారు. ఈ పనులు త్వరగతిన పూర్తయితే గోదావరి జలాలను తెలంగాణ రైతులకు సమయానుకూలంగా అందించే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును ఏ ఎత్తులో నిర్మిస్తే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందో క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ అధ్యయనం ఆధారంగా డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్) తయారీని వేగవంతం చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని, అలాగే తాగునీటి సమస్య కూడా పరిష్కారమవుతుందని అధికారులు వివరించారు. మంత్రి ఉత్తమ్ ఈ సమీక్షలో అధికారులకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. గడువులు దాటితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల రంగంలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం సహించేది లేదని, రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రాజెక్టులను పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన నొక్కి చెప్పారు. నీటిపారుదల శాఖ మంత్రి

2 లో


# హెచ్‌ఐఎల్‌టీపీని వెనక్కి తీసుకోవాలి



**న్యూఢిల్లీ, నవంబర్ 23 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ సంపదను అప్పనంగా బడా బాబులకు కట్టబెట్టే కుట్రలకు తెలంగాణ ప్రభుత్వం తెరలేపిందని ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల మంత్రివర్గ సమావేశంలో హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ(హెచ్‌ఐఎల్‌టీపీ)కి ఆమోదం తెలపడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న పారిశ్రామిక వాడల్లోని భూములను మల్టీ యూజ్ జోన్లుగా మార్చేందుకు ప్రభుత్వం రూపొందించిన హెచ్‌ఐఎల్‌టీపీ వెనుక

2 లో

# బ్రహ్మీ నో...



**హైదరాబాద్, నవంబర్ 23 (నమస్తే హైదరాబాద్) :** హాస్యబ్రహ్మ, కామెడీ కింగ్ బ్రహ్మానందం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దశాబ్దాలుగా సినీరంగంలో అనేక హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకున్నారు. ఒకప్పుడు చేతినిండా సినిమాలతో బిజీగా ఉండే బ్రహ్మానందం.. ఇప్పుడు సినిమాలు

2 లో

# పీఠాలు కదిలిపోతాయ్:

## కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ వార్నింగ్

**హైదరాబాద్, నవంబర్ 23 (నమస్తే హైదరాబాద్) :** స్థానిక సంస్థల ఎన్నికలకు మరికొద్ది రోజుల్లో నగారా మోగనుంది. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం అధికార, విపక్షాలు కసరత్తు ప్రారంభించాయి. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అధికార కాంగ్రెస్ పార్టీ కృత నిశ్చయంతో ఉంది. ఆ పార్టీ ఆ దిశగా ముందుకు వెళ్తుంది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సైతం ఈ ఎన్నికల్లో తమ సత్తా చాటాలని భావిస్తుంది. బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదివారం తెలంగాణ భవన్‌లో పార్టీలోని బీసీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై చట్టబద్ధత



2 లో

# తెలంగాణ మంత్రుల వాట్సాప్ మీడియా గ్రూప్స్ హ్యాక్

చేశారు. ఈ ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేసిన వెంటనే.. వినియోగదారుల ఫోన్‌లోని నియంత్రణ వ్యవస్థను హ్యాకర్లు తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారు. అప్పటి నుంచి ఆ ఫోన్ ద్వారానే గ్రూపుల్లో ఎస్‌బీఐ ఆధార్ లింకు పేరుతో ఆ ఫైల్స్ ప్రత్యక్షమయ్యాయి. అయితే.. ఈ హ్యాకింగ్ వార్త వైరల్ అయిన వెంటనే సీఎంవో గ్రూపు అడ్మిన్‌లు స్పందిస్తూ.. 'సీఎంవో గ్రూపు సురక్షితం' అని సమాచారం అందించారు.

రాష్ట్ర పరిపాలనలో కీలకమైన సమాచార మార్పిడి జరిగే గ్రూపులను లక్ష్యం చేసుకోవడం వెనుక.. కేవలం డబ్బు దండుకోవడమే కాకుండా.. ప్రభుత్వ సమాచారాన్ని సేకరించడం లేదా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం వంటి దురుద్దేశాలు కూడా ఉండే అవకాశం ఉందని సైబర్ నిపుణులు అనుమానిస్తున్నారు.

వాట్సాప్ గ్రూపుల హ్యాకింగ్ వ్యవహారం కలకలం రేపిన నేపథ్యంలో.. తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. హ్యాకైన వాట్సాప్ గ్రూపులను సురక్షితంగా ఉంచారు. కేవలం ఎనిమిది రోజుల క్రితమే తెలంగాణ రాష్ట్ర హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్ అయిన సంగతి తెలిసిందే. కోర్టు ఆర్డర్ కాపీలను డౌన్‌లోడ్ చేస్తుండగా గేమింగ్ సైట్‌లోకి దారి మళ్లించడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై హైకోర్టు రిజిస్ట్రార్ డీజీపీకి ఫిర్యాదు చేశారు.

సైబర్ నిపుణులు ఈ సందర్భంగా ప్రజలకు, ముఖ్యంగా జర్నలిస్టులకు, అధికారులకు కొన్ని ముఖ్యమైన సూచనలు జారీ చేశారు. ఏపీకే ఫైల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయవద్దు. అపరిచితుల నుంచి లేదా అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దు. బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు ఎప్పుడూ ఆధార్/కేవైసీ అప్‌డేట్ కోసం ఏపీకే ఫైల్స్‌ను వాట్సాప్‌లో పంపవని గుర్తించాలి. వ్యక్తిగత డేటాను రక్షించుకోవడానికి ఫోన్లలో సెక్యూరిటీ సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# పీఠాలు కదిలిపోతాయ్: కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ వార్నింగ్

కల్పించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. బీసీ నేతల్ని ఏకతాటిపైకి తీసుకొచ్చి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. పార్టీ గుర్తు లేని సర్పంచి ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తారంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారుతాము తలుచుకుంటే భూకంపం సృష్టిస్తామన్నారు కేటీఆర్. బీసీలను తక్కువ అంచనా వేయకండంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను హెచ్చరించారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదని.. మీ పీఠాలు కదిలిపోతాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ ఉద్యమం మరో తెలంగాణ ఉ ద్యమంగా మారుతుందని కేటీఆర్ జోస్యం చెప్పారు. బీసీ రిజర్వేషన్లు అమలు కాకుంటే.. అవసరమైతే సర్పంచ్ ఎన్నికలను బాయ్‌కాట్ చేయాలని పిలుపునిస్తామన్నారు. నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ పెద్దఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ దీక్ష చేపట్టిన రోజు దీక్షా దివస్‌గా జరుపుతున్నామని వివరించారు.

# హెచ్‌ఐఎల్‌టీపీని వెనక్కి తీసుకోవాలి

భారీ కుంభకోణం ఉందని ఆరోపించారు. మంత్రివర్గం నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓఆర్‌ఆర్ లోపల దశాబ్దాల కిందట అప్పటి ప్రభుత్వాలు పారిశ్రామిక వాడలకు భూములు కేటాయించాయని అన్నారు. నాచారం, బాలానగర్, సనత్‌నగర్, జీడీమెట్ల, పటాన్‌చెరు, కాటేదాన్, ఉప్పల్, మల్లాపూర్, చర్లపల్లి, కుషాయిగూడ తదితర పారిశ్రామిక వాడల్లో ఉన్న దాదాపు 10 వేల ఎకరాలను ఏకపక్షంగా మల్టిపుల్ జోన్లుగా మార్చి.. రూ.వేల కోట్లు దండుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని ఆయన ఆరోపించారు.

# ఏపీలో 8 వేలకోట్లతో స్టీల్ ఫ్యాక్టరీ



**నమస్తే హైదరాబాద్):** విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గ ప్రజలకు శుభవార్త. చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు వెల్లడించారు. చీపురుపల్లి నియోజకవర్గంలోని మెరకముడిదాం మండలంలో పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీ చేరాయి. ఈ సందర్భంగా కిమిడి కళా వెంకట్రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడిన కిమిడి కళా వెంకటరావు.. చీపురుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా చీపురుపల్లి నియోజవర్గంలో 8 వేల కోట్ల రూపాయలతో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేయనున్నట్లు వెల్లడించారు. స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మరోవైపు చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలోని గుర్ల మండలంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. కెల్ల సమీపంలో ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ సంస్థ ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ స్టీల్ ప్లాంట్ కోసం ఏపీ ప్రభుత్వం కెల్ల సమీపంలో 1,085 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టు కోసం సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ సంస్థ రూ. 8,570.50 కోట్లు పెట్టుబడి పెడుతోంది. ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా ఏటా 2 మిలియన్ టన్నుల స్టీలును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండు దశల్లో ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కానుంది. ఈ స్టీల్ ప్లాంట్ అందుబాటులోకి వస్తే 750 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారుల అంచనా.

మరోవైపు గుర్ల మండలం విస్తీర్ణం పరంగా పెద్దదే అయినప్పటికీ.. ఉపాధి అవకాశాలు లేకపోవటంతో ఇక్కడి యువత ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారు. ఈ నేపథ్యంలో గుర్ల మండలంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటైతే స్థానిక యువతకు ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయి. అలాగే కెల్ల సమీపంలోనే గడిగడ్డ రిజర్వాయర్‌తో పాటుగా.. తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టులు ఉన్నాయి. దీంతో స్టీల్ ప్లాంట్‌కు కావాల్సిన నీటి అవసరాలు తీరతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. చీపురుపల్లిలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం కొన్ని గ్రామాల్లో సర్వే పూర్తి చేసి.. 1,080 ఎకరాలు గుర్తించారు. అనుమతులు సకాలంలో పూర్తి అయితే నిర్మాణం చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తి అయ్యి.. అందుబాటులోకి వస్తే.. జిల్లాలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరగటమే కాకుండా.. వలసలు తగ్గుతాయని అధికారులు, ప్రభుత్వం చెప్తోంది.

# మాజీ మంత్రి ఎర్రబెల్లికి ఫోటో ఇవ్వని బ్రహ్మానందం.

తగ్గించారు. అయితే ఇప్పుడు ఆయన పేరు సోషల్ మీడియాలో మారుమోగుతుంది. అందుకు కారణం.. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫోటో అడగ్గా.. ఇప్పుడు కాదంటూ బ్రహ్మానందం ముందుకు వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో మాజీ మంత్రికి ఫోటో ఇవ్వకుండా బ్రహ్మానందం వెళ్లిపోయారంటూ ఆ వీడియోను నెట్టింట తెగ షేర్ చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగ ఆ వివాదంపై స్పందించారు బ్రహ్మానందం. తమ మధ్య ఉన్న చనువుతోనే అలా వ్యవహరించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి వీడియో షేర్ చేస్తూ అసలు విషయం చెప్పారు.బ్రహ్మానందం మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం.. ఈరోజు ఉదయం నిద్ర లేవగానే ఓ వీడియో చూసి నవ్వుకున్నాను.. నేను మోహన్ బాబుగారి వేడుకకు వెళ్లే హడావిడిలో ఉన్నాను.. అప్పుడే దయన్న ఎదురయ్యాడు. ఏదో పిచ్చపాటిగా కాసేపు ఇద్దరం మాట్లాడుకున్నాం. ఇంతలో ఫోటో తీసుకుందాం అని పిలిచారు. నేను ఇప్పుడు వద్దంటూ లోపలికి వెళ్లిపోయాను. ఆ సన్నివేశాన్ని కొందరు మిత్రులు అపార్థం చేసుకున్నారు. దయన్నతో నాకు 30 ఏళ్ల బంధం ఉంది. మేమిద్దరం మంచి మిత్రలం. చాలా ప్రేమగా చూసుకుంటారు.మేము ఫ్యామిలీ ఫ్రెండ్స్ లా ఉంటాము. ఆయనతో ఉన్న చనువుతోనే ఉండండి అంటూ ముందుకు వెళ్లిపోయాను. కావాలని నేను తోసేసినట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఆ తర్వాత నేను, ఆయన మాట్లాడుకున్నాం. ఆ వీడియో చూడగానే ఇద్దరం నవ్వుకున్నాం. అన్నా తప్పుగా అర్థం చేసుకున్నారు అని ఆయన నాతో మాట్లాడారు. ఇందులో అపార్థాలకు తావులేదని స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాను. దయచేసి తప్పుగా అర్థం చేసుకోకండి" అంటూ వీడియోలో చెప్పుకొచ్చారు.

# కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు డెడ్‌లైన్.. తుమ్మిడిహెట్టి డీపీఆర్‌పై వేగం!

ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాధాన్య ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. ఈ నెల 26వ తేదీలోపు అన్ని ముఖ్యమైన ప్రాజెక్టుల స్టేటస్ రిపోర్టును సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో కాళేశ్వరం, తుమ్మిడిహెట్టి వంటి కీలక ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. రాష్ట్రంలో నీటి వనరుల సద్వినియోగం, రైతులకు సాగునీరు అందించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు డిజైన్ కన్సల్టెంట్ ఎంపిక ప్రక్రియను వచ్చే నెల 5వ తేదీలోపు పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ మూడు బ్యారేజీలు గతంలో ఎదురైన సాంకేతిక సమస్యలను పరిష్కరించి, వాటిని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని అన్నారు. ఈ పనులు త్వరగతిన పూర్తయితే గోదావరి జలాలను తెలంగాణ రైతులకు సమయానుకూలంగా అందించే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును ఏ ఎత్తులో నిర్మిస్తే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందో క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ అధ్యయనం ఆధారంగా డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్) తయారీని వేగవంతం చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని, అలాగే తాగునీటి సమస్య కూడా పరిష్కారమవుతుందని అధికారులు వివరించారు.

మంత్రి ఉత్తమ్ ఈ సమీక్షలో అధికారులకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. గడువులు దాటితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల రంగంలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం సహించేది లేదని, రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రాజెక్టులను పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన నొక్కి చెప్పారు.

# పరమేశ్వర్ రెడ్డిని కలిసిన శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు





**ఉప్పల్, నవంబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ నూతనంగా ఎన్ని కైన కమిటీ సభ్యులు ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన సందీప్ ను పరమేశ్వర్ రెడ్డి సభ్యులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్లు, గతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఖర్చు అంచనా వేయించడం జరిగిందని వివరించారు. డి.ఓ.పి. (డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్) ఆఫీసు లో పెండింగ్ లో వున్న విషయం పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి సంబందిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి మంజూరు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించి నా ఆయనకు శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వజ్రేష్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపిన మందముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, నవంబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన వజ్రేశ్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా ఆదివారం కలిసి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో వజ్రేష్ యాదవ్ కి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు

ఈ కార్యక్రమం లో నాచారం,మల్లాపూర్,రామంతాపూర్,హబ్సిగూడ, చిలుకా నగర్ అధ్యక్షులు రఫిక్,కాప్రా సాయి గౌడ్,బండారి శ్రీకాంత్ గౌడ్,రాజేష్ ముదిరాజ్,విజయ్ కుమార్, శ్రీకాంత్ యాదవ్,ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్,కంది శ్రవణ్ రెడ్డి,పేట మురళి ముదిరాజ్,బాబు రావు,రాజన్న,నయీం,షాగా శ్రీధర్,అజ్జీద్,గౌతమ్,మాలు నాయక్ కిషోర్ పాల్గొన్నారు.

# సుమన్ షాక్ కామెంట్స్: "శ్రీశైలం యాదవ్ నా కోసం 4 లారీల్లో జనాలు పంపించారు"

శ్రీశైలం యాదవ్ నా క్లోజ్ ఫ్రెండ్, నాలుగు లారీల్లో మనుషులను పంపి నన్ను సపోర్ట్ చేశారు ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ మధ్యంతర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్ గెలుపొందారు. నవీన్ యాదవ్ తండ్రి శ్రీశైలం యాదవ్ మరియు ఆయన కుటుంబానికి నటుడు సుమన్ చాలా క్లోజ్‌గా ఉన్నారు.ఈ మధ్య, నవీన్ యాదవ్ కోసం సుమన్ ప్రచారంలో పాల్గొన్నారు. ఇటీవల ఒక %ఎ%10 ఇంటర్వ్యూ లో సుమన్ నవీన్ గెలుపు, శ్రీశైలం యాదవ్ గురించి పలు ఆసక్తికర విషయాలు చెప్పారు.సుమన్ మాట్లాడుతూ, చెన్నై నుంచి హైదరాబాద్ కు సినీ పరిశ్రమ వచ్చినప్పుడు, జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఉన్న చిన్న శ్రీశైలం యాదవ్, తలసాని, దానం నాగేందర్, శ్రీహరి వంటి వారు పరిచయం అయ్యారని చెప్పారు. చిన్న సమస్యలు వచ్చినప్పుడు శ్రీశైలం యాదవ్ వీటిని సాల్వ్ చేసేవారు. పండగల సమయంలో కొందరు రాత్రి పూట డబ్బులు వసూలు చేయడానికి వచ్చేవారు. ఒకసారి సుమన్ ఫోన్ చేయగా, శ్రీశైలం యాదవ్ నాలుగు లారీలలో సుమారు 200 మంది మనుషులను పంపి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ సంఘటనతో సుమన్ మరియు శ్రీశైలం బాగా క్లోజ్ అయ్యారు. సుమన్ మాట్లాడుతూ, "మీకు ఏం సమస్య ఉందా, నన్ను అడగండి. నేను వెళ్లే కరాటే ఫంక్షన్స్‌కు కూడా ఆయన స్పాన్సర్‌గా ఉన్నారు. తర్వాత ఫ్యామిలీ ఫ్రెండ్స్ అయ్యాం" అని పేర్కొన్నారు.నవీన్ యాదవ్ గురించి చెప్పిన సుమన్, "నవీన్ చిన్నప్పటి నుంచే నా ఫ్రెండ్ కొడుకు. గతంలో ఓడిపోయినప్పుడు శ్రీశైలం కొంచెం డిప్రెషన్‌లోకి వెళ్లారు. ఈసారి కూడా ఆయన నిలబడతారు అని చెప్తే, 'ఏ



పార్టీలో టికెట్ వచ్చినా వస్తాను, ప్రచారం చేస్తాను' అని తెలిపాను. వచ్చి నిజంగా ప్రచారం చేశాను" అని అన్నారు.సుమన్ అదనంగా తెలిపారు, "ఈ మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ఇక్కడ పనులు అవుతాయి. సెంటర్ సహాయం ఇవ్వదు, ప్రతిపక్షం చేయదు. అందుకే నవీన్ కోసం ప్రచారం చేశాను. నన్ను అడిగారు, 'నవీన్ రౌడీ కాదా?' అని. అతనిపై కేసులు ఉంటే టికెట్ ఎలా వస్తుంది? ఇవన్నీ నాకు తెలుసు. శ్రీశైలం నా కోసం చాలా సపోర్ట్ చేసారు, అందుకే ఆయనకు నేను చేస్తాను. ఆయనకు నా ఇష్టం" అని అన్నారు.ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# వైష్ణవి ఒలింపాడ్ స్కూల్లో ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్: పరమేశ్వర్ రెడ్డి






**ఉప్పల్, నవంబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** ఫుడ్ ఫెస్టివల్ లో చిన్నారులు తెచ్చిన వంటలే కాదు వారి ఆప్యాయత మరిచిపోలేనిదని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రమేశ్వర్ రెడ్డి అన్నారు. కేవలం మార్కులు– ర్యాంకుల వెనుక పరిగెత్తే ప్రైవేటు విద్యా సంస్థలు ఉన్న ఈ రోజుల్లో హబ్సిగూడ డివిజన్ గణేశ్ నగర్ లోని వైష్ణవి ఒలింపాడ్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో ఆకట్టుకుందని మందముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. స్కూల్ యాజమాన్యానికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్కూల్ చైర్మెన్ మహమ్మద్ కబీర్, హబ్సిగూడకార్పొరేటర్ చేతనహరీష్ ,తోఫిక్ ,రఫిక్ ,సందీప్ ,ఉపేందర్ రెడ్డి ,నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి



**ధర్మసాగర్, నవంబర్ 23 (నమస్తే హైదరాబాద్ ):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లెపాక సంపత్ బైక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యేడా. పల్లా రాజేశ్వర్ రెడ్డి తాటికాయలలోని వారి నివాసానికి వెళ్లి కర్ణాకర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# అయ్యప్ప స్వామి మహాపడిపూజలో పాల్గొన్న ఎంపీఆర్





**ఉప్పల్, నవంబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** రామంతాపూర్ సత్యనారాయణ స్వామి ఆలయం, రామంతాపూర్ లక్ష్మీనారాయణ కాలనీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో లో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడి పూజలో ఎంపీఆర్ పాల్గొన్నారు.రామంతాపూర్ మహేష్ అద్వర్యం లో నిర్వహించిన మహాపడి పూజకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గరిక సుధాకర్,వళ్ళపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,భాస్కర్ గంగపుత్ర,షాగా శ్రీధర్,అంబికా,బుల్లెట్ అశోక్,అశోక్,శోభ,జంగయ్య,ముత్యాల జంగయ్య ముత్యాల బాబు,రాజు ,లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లూకాస్,నాగేశ్వర రావు,వెంకట్ రెడ్డి చింటూ ,మధు బాబు,శ్రీధర్ ప్రసాద్, వి ఎన్ వి కే. ప్రసాద్,బాబు రావు,నాగరాజు,యాదగిరి,సురేందర్ రెడ్డి,మీసాల రాములు పాల్గొన్నారు.

# కరాటే కిక్స్ తో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు




**హైదరాబాద్, నవంబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కుషాయిగూడ, చర్లపల్లి, నాగారం ప్రాంతాలకు చెందిన ఛాంపియన్ షోటోఖాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు కరాటే కిక్సుతో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించారు. ఈ పోటీలు నిర్వహించిన లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ అత్యధికంగా మాష్ గేరి కిక్స్ 1200 మంది కరాటే విద్యార్థులతో 30 నిమిషాల వ్యవధిలో (10,0 0000) కిక్స్ కొట్టి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సాధించారని చాంపియన్ షోటోఖాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మరియు డైరెక్టర్ కరాటే కోచ్ బుడిగే రవికుమార్ గౌడ్ తెలిపారు. కరాటే కిక్స్ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు సాధించుకున్నా కరాటే విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు టీ షర్ట్, క్యాప్, మరియు ట్రోఫీలు విద్యార్థులకు అందజేశారు.

# నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.ఎ. జలీల్ పాషా





**ఉప్పల్, నవంబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే నల్లాల నవీన్ యాదవ్ ను ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.ఏ. జలీల్ పాషా ఆధ్వర్యంలో నాయకులు ఆయనను కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జలీల్ పాషా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో మాట్లాడుతూ తాము ప్రచారానికి వచ్చినప్పుడు మీరు ప్రజలతో మమేకమై ప్రజాసేవకు అంకితమైన విషయాన్ని ప్రజల నుంచి తెలుసుకుందామని తెలిపారు. ఈ సందర్భంగా తన గెలుపుకు కృషి చేసి ప్రచారాన్ని నిర్వహించిన జలీల్ పాషా బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ ను కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, చెంచుల్, మల్లేష్, నదీమ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ నాగలక్ష్మి నగర్ ఫేస్- 2 నూతన కాలనీ కమిటీ ఎన్నిక



**ఉప్పల్, నవంబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ నాగలక్ష్మి నగర్ కాలనీ ఫేస్–2 నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోయిలకొండ రాజేష్,ప్రధాన కార్యదర్శి గా చెరుకు నాగరాజ్, వైస్ ప్రెసిడెంట్ లుగా వేణు గౌడ్ , శ్రీశైలం గౌడ్ , శ్రీనివాస్ గౌడ్,కోశాధికారి గా యు. శేఖర్ గౌడ్, జాయింట్ సెక్రటరీగా ఈ. కిరణ్, అసిస్టెంట్ సెక్రటరీగా బి సురేష్ (చిన్న)ముఖ్య సలహాదారులు గా దూసరి శ్రీనివాస్ గౌడ్ , కప్పర సురేష్ గౌడ్ , బర్మ చంద్ర శేఖర్ , బాలరాజ్ గౌడ్ సలహాదారులుగా వాసు , ఖమ్రుద్దీన్ , చోకట్ రవీందర్ , బర్మ అంజి , ఈ గున్న లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన కోయిలకొండ రాజేష్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం అందర్నీ కలుపుకుపోయి ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. తాము చేపట్టే కార్యక్రమాలకు అందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు.. మంత్రి పొన్నం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, వారిని తన అక్కాచెల్లెళ్లతో సమానంగా చూసుకుంటానని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గారు హామీ ఇచ్చారు. ఆదివారం సిద్ధిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద జరిగిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు స్వయంగా బొట్టు పెట్టి చీర (సారే) అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం అనేక విప్లవాత్మక కార్యక్రమాలను చేపట్టిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు గత పది సంవత్సరాల నుంచి వడ్డీ లేని రుణాలను నిరంతరంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు, బస్సులు వంటి వ్యాపార అవకాశాలను కల్పిస్తోందన్నారు. ఇక ముందు కూడా అర్హులైన వారికి వాటిని అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి మహిళా సంఘాల సభ్యులు స్వయంగా బొట్టు పెట్టి ఈ ఇందిరా మహిళా శక్తి చీరల సారె పంపిణీని చేపడుతున్నారని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు ఈ చీరలు పంపిణీ చేయబడతాయని మంత్రి పేర్కొన్నారు. 'మీకు ఏ కష్టం రానివ్వను. భవిష్యత్తులో ఆర్థిక వృద్ధి సాధించి మహిళలు ఉన్నత శిఖరాలకు ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుంది' అని ఆయన మహిళలకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, వాటిని ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయితీలో తాగునీటి శుద్ధి కోసం వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గౌరవెల్లి ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని, ఒక్కో మెట్టు పూర్తి చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. కాలువల నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతుల త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 22 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. అనంతరం కోహెడ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయానికి రూ. 10 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వాలని, మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు పోతామని మంత్రి ప్రజలను కోరారు.

# 26న భారీ బహిరంగ సభ ఛలో ఖమ్మం

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పద్మ పిలుపునిచ్చారు






**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** భారత కమ్యూనిస్టు పార్టీ వందరోజుల సంవత్సరాల ముగింపు ఉత్సవాలు భాగంగా. దేవరుప్పుల మండల కేంద్రంలోని ముఖ్యఅతిథిగా పాల్గొన్న కామ్రేడ్ పద్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికై నిజామును గద్దె దించడానికి జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడువేల గ్రామాల విముక్తి. పది లక్షల ఎకరాల భూమిని పంచిన గణ చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. ఆనాటి సాయుధ పోరాటమే అనేక ఉద్యమాలకు నేలవయ్యి %శీ%ది. అనేకమంది వీరులకు జన్మనిచ్చింది. ఆస్ఫూర్తితోనే నేటికి తెలంగాణ అంటే పోరాట గడ్డగా మారింది. 2014 ప్రతి కుటుంబానికి పదిహేను లక్షల ఇస్తామని రైతులు ఆదాయం రెట్టింపు చేస్తామని. ధరలు తగ్గిస్తామని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజా కర్షక నినాదంతో అధికారులకు వచ్చిన బిజెపి ప్రభుత్వం అని మండిపడ్డారు. రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుండి ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుండి కూడా వేలాదిగా ప్రజలు పాల్గొంటారు. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకత్వం 40 దేశాల కమ్యూనిస్టుల పార్టీల నాయకులు పాల్గొంటున్నారు. కమ్యూనిస్టు పార్టీ జాతీయ అంతర్జాతీయ నాయకులకు ఖమ్మం నగరం ఘనంగా అతిథ్యం ఇవ్వబోతుంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో వివిధ ప్రజాసంస్థలపై కళారూపాలు సంస్కృతి కార్యక్రమాలు ప్రచార జాతులు విస్తృతంగా నిర్వహిస్తున్నాం. ఈ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ వలి ఉల్లా ఖా ద్రి ఏఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు. కామ్రేడ్ నరేంద్ర ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి. కామ్రేడ్ జిల్లా రైతు సంఘం సభ్యుడు బిల్లా తిరుపతిరెడ్డి. సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య. సిపిఐ నాయకులు. జిల్లా నాయకులు. కార్యక్రమం,తదితరులు, పాల్గొన్నారు,

# అంబులెన్స్ లోనే పండంటి బిడ్డకు జన్మనిచ్చిన మహిళ..!



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం ధర్మపురం గ్రామానికి చెందిన ఎండి అస్సిమ పురిటి నొప్పులు రావడంతో అంబులెన్స్ లో పండంటి బిడ్డకు ఆదివారం జన్మనిచ్చింది ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ రమ,పైలెట్ మహేందర్, ఈఎంటి రాధిక. స్టాఫ్ నర్స్ హేమలత. తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య




'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్యసాయి బాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు.పుట్టపర్తిలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు.ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు.సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో ట్రస్ట్ సేవా కార్యక్రమాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు.

# సమస్యలన్ని పరిష్కారం,,,,ఆ 29 గ్రామాలకు రూ.904 కోట్లు విడుద



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం.. అమరావతి నిర్మాణం, అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకుంటుంది. ఈక్రమంలో అమరావతి నిర్మాణంలో భాగంగా ఉన్న రాజధాని గ్రామాలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఒకరకంగా చెప్పాలంటే ఆయా గ్రామాలకు మహర్దశ పట్టిందని చెప్పవచ్చు. ఈ గ్రామాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఏకంగా రూ.904 కోట్లు విడుదల చేసింది. వచ్చే సంవత్సరం జనవరి నుంచి ఆయా గ్రామాల్లో అభివృద్ధి ప్రారంభం అవుతాయని అధికారులు తెలిపారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా ఉన్న.. 29 రాజధాని గ్రామాలకు త్వరలోనే మహర్దశ పట్టనుంది. ఈ గ్రామాల పరిధిలో ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గాను కూటమి ప్రభుత్వం రూ.904 కోట్లు కేటాయించింది. రాజధాని అమరావతి మాత్రమే కాక.. దీనితో పాటు.. రాజధాని గ్రామాల్లోకూడా ఆధునిక వసతులు కల్పించాలని భావించిన ప్రభుత్వం.. అందుకు అవసరమైన నిధులు, పలనాపరమైన అనుమతులు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. నిధులు విడుదల కావడంతో.. 2026, జనవరి నుంచి పనులు ప్రారంభిస్తామని ఏడీసీఎల్ అధికారులు తెలిపారు. వసతులు కల్పన కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిచండంతో.. అనేక సమస్యలు తీరుతాయని ఆయా గ్రామాల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా.. తాజాగా విడుదల చేసిన నిధుల నుంచి.. రాజధాని గ్రామాలకు.. కృష్ణానది నుంచి ఫిల్టర్ చేసిన తాగు నీటిని సరఫరా చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయనున్నారు. దీనివల్ల నేలపాడు, శాఖమూరు, ఐనవోలు, మందడం, నెక్కల్లు, అనంతవరం వంటి గ్రామాల్లో తాగు నీటి కష్టాలు తీరిపోతాయి అంటున్నారు అధికారులు. వీటితో పాటుగా హరిశ్చంద్రపురంలో రక్షిత తాగు నీటి పథకాన్ని ప్రారంభించబోతున్నారు. అనంతవరం, బోరుపాలెం, ఐనవోలు, వెంకటపాలెం, నెక్కల్లు, రాయపూడి వంటి గ్రామాల్లో తరచుగా ముంపు సమస్యల తలెత్తుంది. దీని పరిష్కారం కోసం డ్రెయిన్ల నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో ఈ సమస్యకు పరిష్కారం లభించనుందని భావిస్తున్నారు. అలానే తుళ్లూరు మండలంలని గ్రామాల్లో మురుగు నీటిని శద్ధి చేసి.. దాన్ని అమరావతిలోని రోడ్ల వెంట నిర్మిస్తున్న మురుగు నీటి వ్యవస్థకు అనుసంధానం చేయనున్నారు. అలానే పలు రాజధాని గ్రామాల్లో సీసీ రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. 2014-19 మధ్య కాలంలో కొన్నిప్రాంతాల్లో మాత్రమే సీసీ రోడ్లు ఏర్పాటు చేశారు. ఇప్పుడు వాటిని మినహాయించి మిగతా చోట్ల సీసీ రోడ్లు నిర్మిస్తారు. అలానే రాజధాని గ్రామాల్లో భూగర్భ మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రభుత్వం విడుదల చేసిన మొత్తంలో తాగునీటికి గాను రూ.64.35 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఆ తర్వాత రోడ్ల కోసం రూ.339.04 కోట్లు.. మురుగుశుద్ధి ప్లాంట్ల కోసం రూ.110.72 కోట్లు, వీధి దీపాల కోసం రూ.12.25 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఏడేళ్ల పాటు ఈ ప్రాజెక్టుల నిర్వహణతో కలుపుకుని ప్రభుత్వం రూ.904 కోట్లు ఖర్చు చేయనుంది.

# పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ




**నమస్తే హైదరాబాద్ :** చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, వారి బతుకులు ఆగమ్యగోచరంగా మారాయని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రికార్డు స్థాయిలో పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం కనీసం కన్నెత్తి చూడటం లేదని, ఇది చంద్రబాబు దుర్మార్గ పాలనకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తమ పంటలను తామే ట్రాక్టర్లతో దున్నేసుకునే దయనీయ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు జగన్ ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు.చంద్రబాబు గారూ, మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటి మీద చొక్కా కూడా లేకుండా చేసి, ఇప్పుడు మళ్లీ వారి కాలర్ ఎగరేసేలా చేస్తామంటూ ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటు. రైతుల కష్టాలు, కన్నీళ్లు కనిపించకుండా చేసేందుకే 'రైతన్నా మీకోసం పేరుతో డైవర్షన్ పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు. గత 18 నెలల కాలంలో మీరు రైతుల కోసం ఎక్కడ, ఎప్పుడు నిలబడ్డారో చెప్పాలి ని జగన్ నిలదీశారు.ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందంటూ జగన్ తీవ్రంగా స్పందించారు. మీరు తిరగడానికి మూడు విమానాలు, ఆరు హెలికాప్టర్లు, మీ విదేశీ పర్యటనలు, రాజకీయ కక్ష సాధింపు కేసుల కోసం లాయర్లకు, మీ పబ్లిసిటీ పిచ్చికి, మీకు డప్పు కొట్టే ఎల్లో మీడియాకు కోట్లాది రూపాయలు తగలేస్తున్నారు గానీ, రైతులను ఆదుకోవడానికి మాత్రం మీకు మనసు రావడం లేదు అని ఆయన ఆరోపించారు. పది వేల మందితో టెలికాన్ఫరెన్స్ పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదని, పది మంది కలెక్టర్లకు ఫోన్ చేసి ధరల స్థిరీకరణకు నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని ఎందుకు ఆదేశించలేకపోయారని ప్రశ్నించారు.ధాన్యం, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తితో పాటు గతంలో కందులు, మినుములు, మిర్చి, పొగాకు, ఉల్లి, మామిడి వంటి పంటల ధరలు దారుణంగా పడిపోయినా ప్రభుత్వంలో చలనం లేదని జగన్ విమర్శించారు. ఈ 18 నెలల్లో 16 సార్లు ప్రకృతి విపత్తులు వస్తే ఒక్కసారైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా రైతుల పక్షాన మేము పోరాడితే మాపై ఎదురుదాడి చేస్తూ, అన్యాయంగా కేసులు పెడుతున్నారు. మిర్చి, మామిడి రైతుల విషయంలో చేసిన హడావుడి ప్రకటనలు ఆచరణలో ఏమయ్యాయి అని ధ్వజమెత్తారు.తమ ప్రభుత్వ హయాంలో రైతులకు కల్పించిన భద్రత, భరోసాలను ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని జగన్ ఆరోపించారు.ఉచిత పంటల బీమాను రద్దు చేశారు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఎప్పుడిస్తారు ఎన్నికల్లో 'అన్నదాతా సుఖీభవ' కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి, రెండేళ్లకు ఇచ్చింది కేవలం రూ.10 వేలు మాత్ర%శీ%. ఆర్బీకేలు, ఇ-క్రాప్, పొలం వద్దే పంట కొనుగోలు వంటి వ్యవస్థలన్నీ నాశనం చేశారు. రైతులు ఎరువుల కోసం బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించే దుస్థితికి తెచ్చారు అని జగన్ విమర్శించారు.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ మోసాలను, వంచనను, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, చంద్రబాబు కాలర్‌తో పాటు ఆయన పార్టీ నేతల కాలర్‌ను పట్టుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని జగన్ తీవ్రంగా హెచ్చరించారు.

# ఈనెల 28వ తేదీన అమరావతిలో పలు రకాల బ్యాంకులు నూతన భవనాలను శంకుస్థాపన

**నమస్తే హైదరాబాద్ :** రాజధాని అమరావతిని ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా మార్చే దిశగా కీలక ఘట్టం జరగనుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 28వ తేదీన అమరావతికి చెందిన భారతీయ రిజర్వ్ బ్యాంక్ సహా 25 జాతీయ, ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకుల నూతన భవనాలకు శంకుస్థాపన చేస్తారు.ఈ కార్యక్రమం సి ఆర్ డి ఏ ప్రధాన కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన సభా వేదికపై జరుగనుంది. అన్ని బ్యాంకులకు ఒకేసారి శంకుస్థాపనచేస్తారు. సి ఆర్ డి ఏ ప్రధాన కార్యాలయం వద్ద సభా వేదిక ఏర్పాటు చేశారు. అక్టోబర్ 2025లో ఆర్బిఐ రీజియనల్ ఆఫీస్ ఏర్పాటుకు ఒప్పందం కుదిరింది. మొత్తంగా 49.5 ఎకరాలు 11 సంస్థలకు, 12.66 ఎకరాలు బ్యాంకులు, ప్రభుత్వ సంస్థల అధికారుల నివాసాలకు కేటాయించారు. ఇటీవలి సి ఆర్ డి ఏ సమావేశాల్లో నా బర్డ్, ఎస్ బి ఐ, యు బి ఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ వంటి బ్యాంకులకు భూములు ఆమోదించారు. శంకుస్థాపన అమరావతిని అంతర్జాతీయ స్థాయి ఆర్థిక కేంద్రంగా మార్చడానికి కీలకం. బ్యాంకుల ఏర్పాటుతో ఆర్థిక కార్యకలాపాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.



# అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు భూసేకరణ అప్పుడే.!




**నమస్తే హైదరాబాద్ :** అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి మరో అప్ డేట్ వచ్చింది. ఏపీ రాజధాని అమరావతి ని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగా అమరావతి రైల్వే లైన్, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు , అమరావతి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, అమరావతి క్రికెట్ స్టేడియం వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపడుతున్నారు. వీటికి కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) విషయంలో కీలకమైన అడుగు పడింది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలలో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ జిల్లాలలోని 23 మండలాల పరిధిలోని 97 గ్రామాల మీదుగా వెళ్లేలాఅమరావతి ఔటర్ రింగ్ రోడ్డును డిజైన్ చేశారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల నుంచి అధికారులు ప్రతిపాదనలు స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఎన్టీఆర్ జిల్లా నుంచి 3ఏ ప్రతిపాదనలు జాతీయ రహదారుల అధికారుల వద్దకు చేరాయి. అలాగే రేపటి కల్లా (సోమవారం) కృష్ణా జిల్లా నుంచి ప్రతిపాదనలు రానున్నాయి. ఈ నేపథ్యంలో మరికొన్ని దశలు పూర్తి అయితే.. భూసేకరణ మొదలుపెట్టాలని అధికారులు భావిస్తున్నారు.మరోవైపు 190 కిలోమీటర్ల పొడవుతో అమరావతి రాజధాని చుట్టూ ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలని ప్రణాళికలు రచించారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు డీపీఆర్ సైతం ఇప్పటికే ఢిల్లీలోని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ వద్దకు చేరింది. 97 గ్రామాల మీదుగా ఓఆర్ఆర్ వెళ్లనుంది. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి మైలవరం, కంచికచర్ల,, జి.కొండూరు, వీరులపాడు మండలాల మీదుగా ఓఆర్ఆర్ వెళ్తోంది. ఈ మండలాల పరిధిలోని 18 గ్రామాల్లో ఓఆర్ఆర్ నిర్మాణం జరగనుంది. ఈ నేపథ్యంలో ఓఆర్ఆర్ నిర్మాణంపై ఇప్పటికే ఆరు గ్రామాల ప్రతిపాదనలు అధికారులకు చేరాయి. అయితే ప్రతిపాదనల్లో కొన్ని లోపాలు ఉన్నాయనే కారణంతో %చీఎ% అధికారులు వెనక్కి పంపారు. దీంతో రెవెన్యూ అధికారులు వాటిని సరిచేసి, మరికొన్ని గ్రామాల ప్రతిపాదనలను చేర్చి 3ఏ ప్రతిపాదనలు %చీఎ% అధికారులకు పంపించారు. భూమి వివరాలు, సర్వే నంబరులో ఎంత ఉంది.. రహదారి నిర్మాణం కోసం ఎంత భూమిని తీసుకుంటున్నారనే వివరాలు అందులో ఉన్నాయి. ఈ ప్రతిపాదనలను జాతీయ రహదారుల సంస్థ అధికారులు పోర్టల్‌లో నమోదు చేస్తారు. అనంతరం దిల్లీలోని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కార్యాలయానికి.. రోడ్లు, ఉపరితల రవాణా మంత్రిత్వశాఖ అధికారులకు పంపిస్తారు. మరోవైపు అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును ఐదు జిల్లాల పరిధిలో నిర్మిస్తున్నారు. ఏలూరు, పల్నాడు, గుంటూరు, కృష్ణా, పల్నాడు జిల్లాల మీదుగా ఓఆర్ఆర్ వెళ్తోంది. ఈ నేపథ్యంలో ఏలూరు జిల్లా నుంచి వెళ్లిన ప్రతిపాదనలకు ఇప్పటికే ఢిల్లీలో ఆమోదం లభించింది. గుంటూరు, పల్నాడు ప్రతిపాదనలు ఢిల్లీ కార్యాలయానికి చేరాయి. మరో వారం పది రోజుల్లో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామాల ప్రతిపాదనలు కూడా ఢిల్లీకి పంపిస్తారు.అక్కడి నుంచి ఆమోదం రాగానే...అభ్యంతరాల స్వీకరణ చేపడతారు. ఆ తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ చేపడతారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును 190 కిలోమీటర్ల పొడవుతో ఆరు వరుసలుగా నిర్మించనున్నారు. ఇందుకోసం ప్రాజెక్ట్ వ్యయం రూ.24,791 కోట్లుగా అంచనా వేశారు.

# రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు,,,,

## ఆ జిల్లాలో బైపాస్ వెళ్లే పట్టణాలకు మహర్దశ

**నమస్తే హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జాతీయ రహదారులు నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. వీటిల్లో భాగంగా పట్టణాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం కోసం బైపాస్‌లు కూడా నిర్మిస్తోంది. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో కూడా బైపాస్‌లు నిర్మిస్తున్నారు. ఈక్రమంలో దాచేపల్లి-మాచర్ల నేషనల్ హైవే 167%ూణ% మార్గంలో ఉన్న గురజాల, మాచర్ల, రెంటచింతల వంటి పట్టణాల్లో ఉన్న రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. దీనికోసం రెంటచింతల, మాచర్ల, గురజాల పట్టణాల్లో రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధికి జాతీయ రహదారుల సంస్థ రూ.50 కోట్ల నిధులు మంజూరు చేసింది.త్వరలోనే ఈ రూట్లలో పనులు ప్రారంభించనున్నారు. 9 నెలల వ్యవధిలో ఈ పనులు పూర్తి చేసేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు. దీనిలో భాగంగా ఆయా పట్టణాల నుంచి బైపాస్‌ను కలిపే మార్గాలను కూడా విస్తరించి అభివృద్ధి చేస్తున్నారు. దీని వల్ల వాహనదారులకు ప్రయాణం మరింత సౌకర్యంగా సాగనుంది. పల్నాడు జిల్లాలో నకిరేకల్-ఏర్పేడు, అద్దంకి-నార్కట్‌పల్లి రూట్లను అనుసంధానం చేసే 167ఏడీ జాతీయ రహదారిని అభివృద్ధి చేయడంతో రవాణా అవకాశాలు మరింత మెరుగవుతాయని భావిస్తున్నరు. దాచేపల్లి-మాచర్ల జాతీయ రహదారి 167%ూణ% మార్గంలో మాచర్ల, గురజాల, రెంటచింతల పట్టణాలు ఉన్నాయి. ఈ పట్టణాల వెంబడి ప్రస్తుతం ఉన్న మార్గం వెళ్తుండగా.. ఇక్కడ ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ మూడు పట్టనాలకు బైపాస్‌లు నిర్మించారు.అలానే పట్టణాల్లో రోడ్లు విస్తరించడంతోపాటు రోడ్డుకు ఇరువైపులా డ్రెయిన్లు నిర్మించబోతున్నారు. దీని కోసం రూ.50 కోట్లు ఖర్చు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. అలానే మాచర్లలో 4.9 కిలోమీటర్ల మేర ప్రస్తుతం ఉన్న మార్గాన్ని.. ఇరువైపులా 10 అడుగుల మేర విస్తరించడమే కాక.. దానికి రెండువైపులా డ్రెయిన్లు నిర్మించబోతున్నారు.
అలానే రెంటచింతలలో 4 కిలోమీటర్ల మార్గాన్ని ఇరువైపులా 15 అడుగుల మేర



విస్తరించబోతున్నారు. ఈక్రమంలో అవసరమైనచోట 500 మీ. దూరం డ్రెయిన్ నిర్మించబోతున్నారు. అలానే ఇప్పుడు గురజాలలో 4 వరుసల రోడ్డు ఉంది. ఈ మార్గాన్ని 4.2 కిలోమీటర్ల మేర రెండు వైపులా 10 అడుగుల మేర విస్తరించబోతున్నారు. అలానే ఈ మార్గంలో అవసరమైన ప్రాంతాల్లో డ్రెయిన్ నిర్మిస్తారు. ఈ అభివృద్ధి పనులతో పట్టణాల్లో ప్రస్తుతం ఉన్న మార్గాల రూపు రేఖలు పూర్తిగా మారబోతున్నాయి. ఈ పనులకు సంబంధించి ఇప్పటికే కాంట్రాక్టర్ ఎంపిక ప్రక్రియ పూర్తయింది. మరో నెలరోజుల్లో పనులు ప్రారంభించనున్నారు. అలానే తొమ్మిది నెలల్లో ఈ పనులు పూర్తిచేస్తామని జాతీయ రహదారుల ఇంజినీరు ఒకరు తెలిపారు. దీంతో బైపాస్ వెళ్లే పట్టణాల రూపు రేఖలు మారబోతున్నాయి.

# నెల్లూరు మేయర్ స్రవంతి మీద అవిశ్వాస తీర్మానం..



**నమస్తే హైదరాబాద్ :** ఏపీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలేలా కనిపిస్తోంది. అధికారం కోల్పోయిన తర్వాత పలువురు నేతలు వైసీపీని వీడి కూటమి పార్టీల్లో చేరిపోయారు. మరికొంతమంది రాజకీయంగా క్రియాశీలకంగా లేరు. ఇక వైసీపీకి చెందిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు సహా పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు.. కండువాలు మార్చేశారు. దీంతో పలుచోట్ల వైసీపీ మేయర్ పీఠాలను, మున్సిపల్ ఛైర్మన్ పదవులను కోల్పోవాల్సి వచ్చింది. ఆ జాబితాలోకి నెల్లూరు కూడా చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. నెల్లూరు మేయర్ స్రవంతి మీద అవిశ్వాస తీర్మానం పెట్టే సూచనలు కనిపిస్తున్నాయి. నెల్లూరు మేయర్ స్రవంతి తీరును తప్పుబడుతూ.. జిల్లాకు చెందిన మంత్రి పొంగూరు నారాయణను 40 మంది కార్పొరేటర్లు కలవడం ఇప్పుడు జిల్లాలో రాజకీయంగా చర్చనీయాంశమైంది.

మంత్రి నారాయణను కలిసిన కార్పొరేటర్లు మేయర్ తీరుపై ఆయనకు ఫిర్యాదు చేశారు. మేయర్ స్రవంతి దంపతులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. మేయర్ దంపతులు అవినీతికి పాల్పడుతున్నారని.. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తోందని మంత్రి నారాయణకు ఫిర్యాదు చేశారు. నెల్లూరుకు కొత్త మేయర్ కావాలని కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. కార్పొరేటర్ల వాదనతో మంత్రి నారాయణతో పాటుగా టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా ఏకీభవించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో త్వరలోనే నెల్లూరు మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టే ఆలోచనలో టీడీపీ ఉన్నట్లు తెలుస్తోంది. తీర్మానంపై కార్పొరేటర్లు సంతకాలు చేశారని.. సోమవారం ఉదయం ఎన్నికల అధికారికి ఇవ్వనున్నట్లు సమాచారం.

మరోవైపు నెల్లూరు కార్పొరేషన్‌లో మొత్తం 56 డివిజన్లు ఉన్నాయి. గతంలో జరిగిన ఎన్నికల్లో 56 కార్పొరేటర్ పదవులను వైసీపీ గెలుచుకుంది. అయితే ఆ తర్వాత టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో 29 మంది కార్పొరేటర్లు టీడీపీలో చేరిపోయారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ సహా చాలా మంది కార్పొరేటర్లు టీడీపీ కండువా కప్పుకున్నారు. అయితే మేయర్ స్రవంతి వైసీపీ కావటంతో.. సాంకేతికంగా మేయర్ పీఠం వైసీపీ ఖాతాలో ఉంది. తాజాగా 40 మంది కార్పొరేటర్లు ఆమెకు వ్యతిరేకంగా గళం విప్పటంతో.. మేయర్ పీఠం వైసీపీ చేజారే అవకాశాలు కనిపిస్తున్నాయి. సోమవారం కార్పొరేటర్లు మరోసారి భేటీయై.. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

# తిరుపతిలో ప్రత్యేక సంస్కృత అకాడమీ

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), నవంబరు 23 : తిరుపతిలో ప్రత్యేకంగా సంస్కృత అకాడమీ ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్టు తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్.డి.విల్సన్ (శరత్‌చంద్ర) తెలిపారు. తిరుపతిలోని తెలుగు, సంస్కృత అకాడమీ కార్యాలయాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి, విజయవాడలో తెలుగు, సంస్కృత అకాడమీ కార్యాలయాలు కొనసాగుతాయని, వాటిని తరలిస్తున్నారనే ప్రచారాన్ని ఎవ్వరూ నమ్మవద్దని అన్నారు. గతంలో నిలిచిపోయిన తెలుగు అకాడమీ జర్నల్‌ను పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను తీసుకొస్తామని, 1 నుంచి 10వ తరగతి వరకూ పాఠ్య పుస్తకాల ప్రచురణ బాధ్యతను అకాడమీ చేపట్టే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని వివరించారు. పాఠ్య పుస్తకాలను సొంతంగా ప్రచురించి, వ్యాపారం చేస్తున్న ప్రైవేటు కళాశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు తెలుగులో చదవడం, మాట్లాడటం, రాయడం వంటి నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ అందించాలని భావిస్తున్నట్టు విల్సన్ ఈసందర్భంగా తెలిపారు. తెలుగు, సంస్కృత అకాడమీ పరిధిలో చాలా ఏళ్లుగా పనిచేస్తున్న వారికి టైంస్కేల్ వర్తింపజేయాలని ఆలోచిస్తున్నామన్నారు. ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రణాళిక రూపొందిస్తున్నట్టు చెప్పారు.

# డయాబెటిస్ చికిత్సలో సంచలన అడుగు - కొత్త ఇంజెక్షన్ పై నిపుణుల విశ్లేషణ"



**నమస్తే హైదరాబాద్ :** టైప్-1 డయాబెటిస్ ఉన్న రోగులు ఇప్పటివరకు జీవితాంతం ఇన్సులిన్ ఇంజెక్షన్లపై ఆధారపడటం తప్పనిసరి. ఇది తీవ్రమైన ఆటోఇమ్యూన్ వ్యాధి కావడంతో, శరీరం స్వయంగా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే బీటా కణాలను నాశనం చేస్తుంది. అయితే, ఇటీవల వైద్య శాస్త్రంలో చోటుచేసుకున్న పురోగతి ఈ పరిస్థితిని మార్చగలదన్న ఆశలను రేకెత్తిస్తోంది. టైప్-1 చికిత్సలో స్టెమ్-సెల్ థెరపీ ఒక శక్తివంతమైన ప్రత్యామ్నాయంగా ఎదిగి ప్రపంచవ్యాప్తంగా రోగులు, వైద్యుల్లో కొత్త నమ్మకాన్ని కలిగిస్తోంది. ఈ థెరపీ ప్రభావాన్ని చూపే ఉదాహరణగా అమాండా స్మిత్‌ను పేర్కొనవచ్చు. 2015లో టైప్-1గా నిర్ధారణ పొందిన ఆమె, స్టెమ్-సెల్ ఆధారిత %ఎశ%-880 క్లినికల్ ట్రయల్‌లో పాల్గొన్న తర్వాత గత రెండు సంవత్సరాలుగా ఇన్సులిన్ ఇంజెక్షన్లను అవసరం లేకుండా జీవిస్తోంది. ల్యాబ్‌లో తయారుచేసిన ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలను ఆమె శరీరంలోకి మార్పిడి చేయడం వల్ల ఈ మార్పు వచ్చింది. అయితే, ఇది ఇప్పుడే పూర్తి చికిత్స అని చెప్పడానికి సమయం కాలేదని యేల్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ కేవన్ హెరాన్ అభిప్రాయపడుతున్నారు, కానీ పరిశోధన మాత్రం ఆశాజనక దిశలో నడుస్తోందని గుర్తిస్తున్నారు.స్టెమ్-సెల్ థెరపీ ప్రభావం ఎలా పనిచేస్తుందంటేశరీరంలోని వివిధ కణాలుగా మారగల బహుముఖ కణాలను ప్రయోగశాలలో సహజ బీటా కణాల్లా వ్యవహరించేలా శాస్త్రవేత్తలు ప్రోగ్రామ్ చేస్తారు. ఆ తర్వాత వీటిని రోగి శరీరంలోకి మార్పిడి చేస్తారు. ఈ కొత్త కణాలు పనిచేయడం ప్రారంభించిన తర్వాత శరీరం మళ్లీ సహజంగా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని ఫలితంగా రక్తంలోని చక్కెర స్థాయిలు స్థిరంగా ఉండి, రోజువారీ ఇన్సులిన్‌పై ఆధారపడే అవసరం గణనీయంగా తగ్గుతుంది. ఇది కేవలం లక్షణాలను మాత్రమే కాదు, వ్యాధి మూల కారణాన్నే లక్ష్యంగా చేసుకుని పనిచేసే విధానం.అయితే ఈ చికిత్సకు కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. మార్పిడి చేసిన కణాలను శరీరం తిరస్కరించడం తప్పించేందుకు ఇమ్యూన్-సప్రెషన్ మందులు తీసుకోవాల్సి రావడం, వాటి వల్ల ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరగడం వంటి సమస్యలు ఉన్నాయి. అలాగే ఈ కొత్త కణాలు శరీరంలో ఎంతకాలం స్థిరంగా పనిచేయగలవన్నది ఇంకా స్పష్టత అవసరం. ఈ సవాళ్లను తగ్గించేందుకు పరిశోధకులు జెనెటిక్ ఎడిటింగ్ వంటి ఆధునిక పద్ధతులను పరిశీలిస్తున్నారు.స్టెమ్-సెల్ ఆధారిత చికిత్స విస్తృతంగా అందుబాటులోకి వస్తే టైప్-1 రోగులు ప్రతిరోజూ ఇన్సులిన్ ఇంజెక్షన్లకు బందీలు కాకుండా, రక్త చక్కెర నియంత్రణ మరింత సులభం అవుతుంది. కిడ్నీ, నేత్ర సమస్యలు, నరాల నష్టం వంటి డయాబెటిస్‌తో వచ్చే ప్రమాదాలు తగ్గే ఉంది. పిల్లలు, యువకుల జీవిత నాణ్యత కూడా గణనీయంగా మెరుగవుతుంది. అదనంగా, ఈ సాంకేతికతను భవిష్యత్తులో గుండె, కాలేయం మరియు నాడీ సంబంధిత అనేక వ్యాధుల చికిత్సలో ఉపయోగించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఏపీలో వరి రైతులకు గుడ్ న్యూస్.. వరి పంటకు మద్దతు ధర

రాష్ట్రంలోని వరి రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. వరి రైతులు నష్టపోకుండా మద్దతు ధరను నిర్ణయించింది. ఏ గ్రేడ్, సాధారణ రకాలుగా వరి ధాన్యాన్ని విభజించిన ఏపీ ప్రభుత్వం.. వాటికి మద్దతు ధరను నిర్ణయించింది. మద్ధతు ధరకు విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాలను సైతం ఏర్పాటు చేసింది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కొన్ని చోట్ల వరిపంట దెబ్బతింది. ఈ నేపథ్యంలోనే ధాన్యాన్ని రెండు రకాలుగా విభజించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. వాటికి మద్దతు ధర ప్రకటించింది. గ్రేడ్- ఎ రకం వరి ధాన్యం అయితే క్వింటా రూ. 2,389, సాధారణ ధాన్యం అయితే క్వింటా రూ. 2,369కి కొనుగోలు చేయాలని ప్రభుత్వం సూచించింది. అయితే ఇందుకోసం ప్రభుత్వం కొన్ని నిబంధనలు విధించింది. ఈ- క్రాప్ కింద నమోదు చేసుకున్న రైతులు మాత్రమే అర్హులని తెలిపింది. అలాగే రైతులు ఈకేవైసీ పూర్తి చేసి ఉండాలి.

ఇక ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు అయ్యే రవాణా ఖర్చులను రైతులే భరించాల్సి ఉంటుంది. ఆ తర్వాత ప్రభుత్వం ఈ మొత్తాన్ని రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తుంది. ఇక హమాలీలను, గోనె సంచులను ప్రభుత్వం అందిస్తుంది. పౌరసరఫరాల సంస్థ ద్వారా వీటిని ఏర్పాటు చేస్తారు. ఒకవేళ రైతులే గోనెసంచులు, హమాలీలను ఏర్పాటు చేసుకుంటే ఆ ఖర్చును ప్రభుత్వం అదనంగా చెల్లిస్తుంది. ఇక వరి ధాన్యంలో ఇసుక, మట్టి, రాళ్లు వంటివి ఒక శాతానికి మించి కూడా ఉండకూడదు. రంగుమారిన ధాన్యం, మొలకెత్తిన గింజలు వంటివి ఐదుశాతానికి మించకూడదని ప్రభుత్వం నిబంధనలు విధించింది.

మరోవైపు ఆధునిక సాంకేతికతను వినియోగించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఏపీ ప్రభుత్వం చేపడుతోంది. రైతు ఫోన్ నుంచి వాట్సప్‌లో 7337359375 నంబరుకు హాయ్ అనే మెసేజ్ పంపి.. ధాన్యం అమ్ముకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. హాయ్ అంటూ వాట్సాప్ మెసేజ్ పంపగానే పౌరసరఫరాల శాఖ అధికారులు బదులిస్తారు.ఎన్ని బస్తాల ధాన్యం ఉంది.. ఏ రకం.. ఎగుమతికి ఎన్ని రోజులు పడుతుంది వంటి సమాచారం అందించాల్సి ఉంటుంది. అలాగే సమీప కొనుగోలు కేంద్రంతో పాటుగా రైస్ మిల్లు ఊరు, పేరుతో పాటు స్లాట్ బుక్ చేసుకోవచ్చు. దీంతో రైతులు సులభంగా తమ ధాన్యాన్ని అమ్ముకోవచ్చని అధికారులు చెప్తున్నారు.



## 108 హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం.

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని జనార్ధన స్వామి ఆలయంలో జరుగుతున్న 108 హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం హాజరయ్యారు. ప్రసన్న ఆంజనేయ స్వామి వారి అభిషేకం అనంతరం స్వామివారినిదర్శించుకున్నారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణ చేస్తున్న హనుమద్ దీక్ష స్వాములతో కలిసి ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో హనుమత్ దీక్ష గురు స్వామి దుడ్డు హనుమద్ ప్రసాద్ స్వామి, చెమిడిదపాడు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు, వెంకటరెడ్డి, చక్కా కేశవరావు, శ్రీ లక్ష్మీ వాచ్ కో చెన్న కేశవులు, జక్కంపూడి హనుమంతరావు, ఎయిర్టెల్ చిన్న,వెంగమాంబ శీను హనుమాన్ భక్తులు దీక్ష పరులు మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు చాకిచర్లవిద్యార్థి ఎంపిక



**నమస్తే హైదరాబాద్ :**. ఉలవపాడు ,మండలంలోని చాకిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయిజాతీయ స్థాయి పోటీలకు హ్యాండ్ బాల్హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాలప్రధానోపాధ్యాయులు కే .జనార్ధన్ రావు తెలియజేశారు. ఈనెల 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు కర్ణాటకలోని తుమ్మూరులో జరుగు జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 హ్యాండ్ బాల్ పోటీలకు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సూరగాని గోకుల్ చందు ఎంపికైనాడు. ఈనెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు తెనాలి లో జరిగిన అండర్ 17 స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రకాశం జిల్లా బాలుర జట్టుకు ప్రాతినిధ్యం వహించి జిల్లా జట్టులో మంచి ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయినశ్రీనివాసులు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని పాఠశాల సీనియర్ స్కూల్ అసిస్టెంట్ నారాయణ, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సుధాకర్ రావు గ్రామస్తులు అభినందించారు.

## మీ కష్టం నాకు తెలుసు




**నేనూ రైతు బిడ్డనే.. మీకు అండగా ఉంటా.. అన్నదాతలకు చంద్రబాబు లేఖ**
**నేటి నుంచి 'రైతన్నా.. మీ కోసం'**
**లాభసాటి సాగుకు పంచసూత్రాలపై అవగాహన**
**అన్నదాతల ఇళ్లకు తరలిరానున్న ప్రజాప్రతినిధులు, అధికారులు**

**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, నవంబరు 23 పంచ సూత్రాలతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వం సోమవారం నుంచి చేపడుతోంది. వారం రోజులు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు అన్నదాతల ఇళ్లకే రానున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి రాసిన లేఖను కరపత్రం రూపంలో అందించనున్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి, రైతు సంక్షేమానికి అందిస్తున్న.. ఇకపై చేపట్టనున్న చర్యలను ఆయన అందులో ప్రస్తావించారు. కొత్త ఆలోచనలు పంచుకుంటూ, మార్పునకు నాంది పలకడానికి ప్రభుత్వానికి అన్నదాతలందరూ తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తానూ పాల్గొంటానని సీఎం ప్రకటించిన సంగతి తెలిసిందే. సంక్షిప్తంగా ఆయన లేఖ సారాంశమిదీ..

# ప్రజారోగ్య రక్షణకు మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు అభినందనీయం!

**నమస్తే హైదరాబాద్ :** సిఎం చంద్రబాబు వైద్య రంగానికి అధిక ప్రాధాన- ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉలవపాడు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,కూనం వెంకట సుబ్బారెడ్డి) ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూనం వెంకట సుబ్బారెడ్డి 14వ వర్ధంతి, వారి కుమారుడు అనిల్ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా బద్ధిపూడిలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తో కలిసి మండలంలోని బద్ధిపూడిలో కేవీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆదివారంమెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. కూనం వెంకటసుబ్బారెడ్డి సతీమణి ఈశ్వరమ్మ కు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఉపశమనం కలుగుతుందని చెప్పారు. గ్రామస్థుల ఆరోగ్య రక్షణకు ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమని, టిడిపి నాయకులు, సుబ్బారెడ్డి తనయుడు రాఘవ రెడ్డికి, బ్రహ్మానంద రెడ్డికి తన అభినందనలను తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి మెడికల్ క్యాంప్స్ అవసరమన్నారు. గ్రామస్థులు ఆరోగ్యం బాగా లేకున్నా అంతగా పట్టించుకోరని, ఆసుపత్రికి వెళ్లాలంటే ఆలోచిస్తుంటారన్నారు. కాబట్టి ప్రజలు ఈ వైద్య శిబిరంలో పాల్గొని చెక్ అప్ చేయించుకోవాలని సూచించారు.సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. యూనివర్సల్ పాలసీ హెల్త్ ద్వారా పేదలకు 25 లక్షల వరకు హెల్త్ బెనిఫిట్స్ అందించనున్నట్లు పేర్కొన్నారు. దేశంలో మరే ఇతర రాష్ట్రం ఈ తరహా పాలసీని తీసుకురాలేదని చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా పీపీపీ ) విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నారని చెప్పారు. వైసీపీ నాయకులు కోటి సంతకాల



పేరుతో అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, పి పి పివిధానంపై అవగాహన లేదన్నారు. కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలకు చేర్చేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి, వరంగల్ మాజీ ఎమ్మెల్యే శ్రీధర్, నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






**నమస్తే హైదరాబాద్ :** మార్కాపురం మండలం బోడపాడు గ్రామం లోని రామాలయం వద్ద మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.. ఈ ఉచిత క్యాంపులో వైద్యాన్ని అందించేందుకు శ్రావణి హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ మహిళలకు వైద్యాన్ని అందించగా, సత్యం హాస్పిటల్ డాక్టర్ గోపాల్ రెడ్డి జనరల్ చెకప్ లు నిర్వహించారు. అదేవిధంగా దంత పరీక్షలు నిర్వహించేందుకు సాయి డెంటల్ వైద్యశాల డాక్టర్ గుంటక నాగ సౌమ్య హాజరై దంత పరీక్షలు నిర్వహించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, కార్యదర్శి అన్నా రాము ఆధ్వర్యంలో జిల్లా మెడికల్ డైరెక్టర్ కిరణ్, చెన్న కృష్ణాలు ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి తడికమల్ల శ్రీనివాసరావు, బోడపాడు సర్పంచి రమణారెడ్డి బొగ్గు సుబ్బారెడ్డి జాయింట్ సెక్రటరీ రామాంజనేయులు, గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, జలీల్ భాష ఆరవెట్టి కేశవ నారాయణ లావణ్య వెంకటేష్ భాగ్యలక్ష్మి మల్లేశ్వరి శివప్రసాద్ ఆర్ కె జె భాస్కర్ బి.సా మురళి రేణుక తదితరులు పాల్గొన్నారు...

## ఏపీలోని ఆ జిల్లాలో కొత్తగా ఫైబర్ సిమెంట్ ప్లాంట్



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో శుభవార్త. ఏపీలో పెట్టుబడుల ఆకర్షణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఫలితాలు ఇస్తున్నాయి. ఈ క్రమంలోనే పలు సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. తాజాగా సీకే బిర్లా గ్రూప్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. సీకే బిర్లా గ్రూపు సంస్థ అయిన బిర్లాను (%దీఅతీశ్రీఖచీబ%) ఏపీలో ఫైబర్ సిమెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. నెల్లూరు జిల్లాలో ఫైబర్ సిమెంట్ బోర్డు ప్లాంట్ నెలకొల్పనుంది. ఈ విషయాన్ని బిర్లాను ఎండీ అక్షత్ సేథ్ ఓ ప్రకటనలో వెల్లడించారు. దీర్ఘకాలిక ప్రణాళికల్లో భాగంగా ఏపీలో నూతన ఫైబర్ సిమెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక వసతుల కారణంగా కొత్త ప్లాంట్ ఏర్పాటు కోసం ఏపీని ఎంచుకున్నట్లు వివరించారు. మరోవైపు ఈ ప్రాజెక్టులో భాగంగా.. బిర్లాను సంస్థ నెల్లూరు ఫైబర్ సిమెంట్ ప్లాంట్ కోసం తొలి దశలో రూ.127 కోట్లు ఖర్చుచేయనుంది. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా 600 మందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. ఈ ఫైబర్ సిమెంట్ ప్లాంట్‌లో.. ఫ్లైయాష్‌ను ఉపయోగించి ఫైబర్ సిమెంట్ తయారు చేస్తారు. నెల్లూరులో ఏర్పాటు చేసే బిర్లాను ఫైబర్ సిమెంట్ ప్లాంట్‌లో అధునాతన సాంకేతికతను ఉపయోగించనున్నారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేయాలని బిర్లాను సంస్థ భావిస్తోంది. బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచి వచ్చే ఫ్లై యాష్‌ను ముడిసరుకుగా ఉపయోగించుకుని ఫైబర్ సిమెంట్ తయారు చేస్తారు. రెండో దశలో బిర్లాను సంస్థ పాలీ వినైల్ క్లోరైడ్ పైపులు, ఫిట్టింగ్‌లు, నిర్మాణ రంగంలో ఉపయోగించే రసాయనాలు తయారు చేయాలని భావిస్తోంది.

# నిస్వార్థ సేవలకు సాయి ప్రతిరూపం

**ఇతరుల కోసం జీవించడమే నిజమైన ఆధ్యాత్మికత**
**బాబా వారసత్వాన్ని మాటల్లో కాకుండా సేవల్లో చూపాలి**
**శత జయంతి వేడుకల్లో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ పిలుపు**




**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం/పుట్టపర్తి, నవంబరు 23 శాంతి, ప్రేమ, నిస్వార్థ సేవలకు సత్యసాయిబాబా ప్రతిరూపమని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ఆయన బోధనలు.. 'అందరినీ ప్రేమించు- అందరినీ సేవించు', 'ఎల్లప్పుడూ సాయపడు-ఎన్నిటికీ బాధించకు' వంటివి విశ్వవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో ఆయన ప్రసంగించారు. తొలుత భారత మాతకు, సత్యసాయికి ప్రణమిల్లారు. వేదికపై ఆంధ్ర, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి, మంత్రి లోకేశ్, పలు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో కలిసి పాల్గొనడం తనకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని ఉపరాష్ట్రపతి చెప్పారు. 1964-65 మధ్య తన కుటుంబానికి సత్యసాయి ఆశీస్సులు అందాయని.. తమిళం మాత్రమే తెలిసిన తన అత్తయ్య ఒంటరిగా పుట్టపర్తికి వచ్చి, 15 రోజులు ఇక్కడ ఉండి సాయిబాబా ఆశీస్సుల అందుకోవడం బాబా దైవిక శక్తికి నిదర్శనమని తెలిపారు. 'ఈ ఆధ్యాత్మిక, పవిత్ర క్షేత్రాన్ని సందర్శించే అవకాశం దక్కినందుకు కృతజ్ఞతలు. ఇతరుల కోసం జీవించడమే నిజమైన ఆధ్యాత్మికత. ఓ తమిళ కవి తన పద్యాల్లోనూ ఇదే చెప్పారు' అని వెల్లడించారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు దేశవ్యాప్తంగా అందిస్తున్న మహత్తర సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఉచిత విద్య అందిస్తున్న సత్యసాయి విశ్వవిద్యాలయం, గ్రామీణ ఆరోగ్య సేవలు, ఉచిత గుండె శస్త్ర చికిత్సలు, తాగునీటి ప్రాజెక్టులు, విపత్తుల్లో సాయం తదితర కార్యక్రమాలు లక్షలాది మందికి జీవనాధారం అవుతున్నాయని కొనియాడారు. తెలుగుగంగ ప్రాజెక్టు పునరుద్ధరణ, చెన్నైకి నిరంతరం తాగునీటి సరఫరాకు సత్యసాయి చేసిన సేవలు అనిర్వచనీయమన్నారు. సంఘర్షణలు, ఒత్తిళ్లతో నిండిన నేటి ప్రపంచానికి ఆయన బోధించిన ప్రేమ, ఐక్యత, సేవ వంటి విలువలు మరింత అవసరమని తెలిపారు. సత్యసాయి మహా సమాధి అయిన తర్వాత కూడా భక్తులు ఇక్కడకు వచ్చి సేవల్లో కొనసాగడం అభినందనీయమన్నారు. 'సేవ మానవత్వాన్ని కలుపుతుంది. ప్రేమ ద్వేషాన్ని జయిస్తుంది. కుటుంబాల్లో, సమాజంలో, దేశంలో శాంతిని పెంపొందించడం మనందరి బాధ్యత' అని ఆయన అన్నారు. భగవాన్ వారసత్వాన్ని మాటల్లో కాకుండా సేవల్లో కొనసాగించాలని ఉపరాష్ట్రపతి పిలుపిచ్చారు.


## సమానత్వమే సాయితత్వం: మంత్రి లోకేశ్


అమరావతి, నవంబరు 23 ప్రేమ, అహింస, సత్యం, ధర్మం, శాంతి ప్రతి మనిషి జీవిత పరమార్థమని సత్యసాయి బోధించారు. ప్రేమ తత్వమే మానవత్వం.. సమానత్వమే సాయితత్వమని చాటిచెప్పిన బాబా పుట్టిన ఈ రాష్ట్రంలో నేను పుట్టడం పూర్వజన్మ సుకృతం. భగవాన్ శతజయంత్యుత్సవాల్లో పాల్గొనడం నా అదృష్టం. విద్య, వైద్య, ప్రజా అవసరాలు తీరుస్తూ సేవా భావమే దైవత్వమని ఆయన నిరూపించారు. భగవాన్ చూపిన మార్గంలో పయనిస్తూ, ప్రజాసేవకు అంకితమైన కోట్లాది మంది భక్తులు ఆయనకు ప్రతిరూపాలు. బాబా శతజయంతి సందర్భంగా వారందరికీ నా శుభాకాంక్షలు.



# ఘనంగా అర్తిమళ్ల రమేష్ జన్మదిన వేడుకలు హాజరైన ఎమ్మెల్యే, కొమ్మలపాటి

**కారుణ్య వృద్ధాశ్రమంలో ఘనంగా అర్తిమళ్ళ జన్మదిన వేడుకలు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పంచాయతీ గ్రీన్ అంబాసిడర్లకు స్వెటర్లు, కూరగాయల విక్రేతులకు తోపుడు బండ్లు పంపిణీ...**





**నమస్తే హైదరాబాద్ :** హాజరైన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పెద్దకూరపాడు మండల మాజీ అధ్యక్షులు, పెదకూరపాడు త్రాగునీటి చెరువు అభివృద్ధి కమిటీ చైర్మన్ అర్తిమల్ల రమేష్ జన్మదిన వేడుకలు ఆదివారం పార్టీ శ్రేణులు కార్యకర్తలు ఏఆర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ముది వయస్సులో నిరాశ్రయులైన వృద్ధులు, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, పెదకూరపాడు పంచాయతీలో పారిశుధ్య, గ్రీన్ అంబాసిడర్లు, చిల్లర వర్తకులకు జి ఆర్ సి ఆర్ కే శ్రీ చైతన్య పాఠశాల వ్యవస్థాపకులు కొత్త జి ఆర్ సి ఆర్ కే శ్రీ చైతన్య పాఠశాల వ్యవస్థాపకులు గుత్త రాము, కవిత లు సమకూర్చిన తోపుడుబండ్లు అందించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.. అన్నదానం చేయటం దైవ సేవతో సమానమని పాటిబండ్ల కారుణ్య వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. రమేష్ కుమారుడు అర్తిమల్ల రాజశేఖర్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ప్రత్యక్షంగా భోజనం వడ్డించారు... ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రజా సేవలో తరించాలని, మరిన్ని ఉన్నత పదవులు రావాలని ఆకాంక్షించారు... పెదకూరపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కెన సాగర్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ముంతాజ్, పాటిబండ్ల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఏరువ బాలిరెడ్డి, టిడిపి యువ నాయకుడు మేదరమెట్ల సోమిత్ చౌదరి, మరో యువ నాయకులు పెనుముచ్చు రమేష్ తదితరులు వున్నారు

# గోకవరంలో ఘనంగా సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలు



**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రమైన గోకవరం ఎంపీడీవో ఆఫీసులో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో సత్య సాయిబాబా వంద రోజులు జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ బాబు గోకవరం మండల తాసిల్దార్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టపర్తి సాయిబాబా సేవలను కొనియాడారు ప్రజల దాహార్తిని తీర్చడానికి సాయిబాబా చేసిన కృషిని మరెన్నో సేవా కార్యక్రమాల్లో ఆయన చూపిన చొరవను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి, భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గల్లా రాము, డిప్యూటీ ఎంపీడీవో భీమేశ్వరి మండకా మండల కార్యాలయాల సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సత్య సాయిబాబా త్రాగునీటి సిబ్బంది పాల్గొన్నారు


# పల్నాటి వీరుల ఉత్సవాలలో పాల్గొన్న న్యాయవాది విజయకుమార్





**నమస్తే హైదరాబాద్ :** కారంపూడిలో నాలుగు రోజులుగా వైభవంగా జరుగుతున్న పల్నాటి వీరుల ఉత్సవాలు చివరి రోజు ఆదివారం పాల్గొన్న లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్, నాయకులు మహంకాళి వెంకట్రావ్, గంగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్తిమల్లకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షేక్ పర్వేజ్



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు, పల్నాడు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు అర్తిమల్ల రమేష్ జన్మదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు దివంగత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ జాన్ సైదా ( పప్పు) మదీనా చికెన్ స్టాల్ ప్రొప్రైటర్ పప్పు కుమారుడు పర్వేజ్ ఈ సందర్భంగా తన అభిమాన నాయకుడు మరెన్నో పదవులు అలంకరించాలని కలకాలం ఆయురారోగ్యాలతో ఆయన ఆయన కుటుంబం విరజిల్లాలని పర్వేజ్ కోరుకున్నారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల మైనారిటీ సీనియర్ నాయకులు మిలటరీ మౌలాలి కుమారుడు జాబీర్ తదితరులు ఉన్నారు

# ఆర్టికల్ 240 పరిధిలోకి చండీగఢ్..

## కేంద్రం ప్రయత్నాలపై పంజాబ్ ఆగ్రహం



**నమస్తే హైదరాబాద్ :** చండీగఢ్ పరిపాలనా స్వరూపాన్ని మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న రాజ్యాంగ సవరణ ప్రతిపాదన పంజాబ్ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. పార్లమెంట్ బులిటెన్ ప్రకారం.. డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం 131వ రాజ్యాంగ సవరణ బిల్లు 2025ను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ సవరణ ద్వారా చండీగఢ్‌ను రాజ్యాంగంలోని ఆర్టికల్ 240 పరిధిలోకి తీసుకురావాలని ప్రయత్నాలు చేస్తోంది. ఆర్టికల్ 240 ప్రకారం.. రాష్ట్రపతికి అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, డామన్ అండ్ డయ్యూ వంటి కేంద్ర పాలిత ప్రాంతాల శాంతి, పురోగతి, పాలన కోసం నేరుగా నిబంధనలను రూపొందించే అధికారం ఉంటుంది.

అయితే ప్రస్తుతం పంజాబ్, హర్యానా రెండు రాష్ట్రాలకు చండీగఢ్ ఉమ్మడి రాజధానిగా ఉంది. అయితే ఈ చండీగఢ్ పరిపాలనా బాధ్యతలకు పంజాబ్ గవర్నర్ అడ్మినిస్ట్రేటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే చండీగఢ్‌ను ఆర్టికల్ 240 కిందకు తీసుకురావడం వల్ల.. ఆ ప్రాంతంపై రాష్ట్రపతి నియంత్రణ పెరిగి, పంజాబ్ గవర్నర్ పాత్ర బలహీనపడే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం చండీగఢ్ విషయంలో తీసుకున్న నిర్ణయంపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జాబ్ రాజధానిని లాక్కోవడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. చండీగఢ్ ఎల్లప్పుడూ పంజాబ్‌లో అంతర్భాగంగానే ఉంటుందని స్పష్టం చేశారు. చండీగఢ్ నిర్మాణానికి తమ గ్రామాలను ధ్వంసం చేశారని.. దానిపై హక్కు కేవలం పంజాబ్‌కు మాత్రమే ఉందని.. దీనిపై వెనక్కి తగ్గకుండా తాము అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భగవంత్ మాన్ హెచ్చరించారు.చండీగఢ్ విషయంలో కేంద్రం చర్యను ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కూడా ఖండించారు. ఇది పంజాబ్ అస్తిత్వంపై దాడిగా ఆయన అభివర్ణించారు. పంజాబీలు ఎప్పుడూ నియంతృత్వానికి తలవంచలేదని.. చండీగఢ్ పంజాబ్‌కు చెందిందని.. అది అలాగే ఉంటుందని కేజ్రీవాల్ స్పష్టం చేశారు.ఇక చండీగఢ్ విషయంలో పంజాబ్‌లోని ప్రతిపక్షాలైన కాంగ్రెస్, అకాలీదళ్ పార్టీలు కూడా ఏకమై కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకించాయి. చండీగఢ్‌ను లాక్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా వారింగ్ హెచ్చరించారు. ఈ విషయంలో తమ వైఖరిని స్పష్టం చేయాలని పంజాబ్‌లోని బీజేపీ నేతలను ఆయన డిమాండ్ చేశారు. ఈ పంజాబ్ వ్యతిరేక బిల్లు.. సమాఖ్య వ్యవస్థపై స్పష్టమైన దాడి అని అకాలీదళ్ చీఫ్ సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ఆరోపించారు. దీనిపై ప్రతి వేదికలో తాము పోరాటం చేస్తామని ప్రకటించారు. చండీగఢ్‌పై పంజాబ్ హక్కుతో రాజీపడటం కుదరదని సుఖ్‌బీర్ సింగ్ స్పష్టం చేశారు.

# ఉత్తరాంధ్రకు మరో తుఫాను ముప్పు..

## నవంబర్ 30 నాటికి రాక్షస రూపం!

దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతం ప్రాంతాల్లో కొత్తగా అల్పపీడనం ఏర్పడినట్టు భారత వాతావరణ శాఖ (%×వీణ%) ధృవీకరించింది. ఈ అల్పపీడనం రేపు (నవంబర్ 24) నాటికి వాయుగుండంగా మారి, క్రమంగా బలపడుతూ నవంబర్ 30 నాటికి పూర్తిస్థాయి తుఫానుగా రూపాంతరం చెందుతుందని అంచనా వేసింది. ఈ సిస్టమ్ పశ్చిమ-వాయువ్య దిశగా పయనించి ఉత్తర తమిళనాడు-దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తుందని తెలిపింది. ఈ తుఫాను ప్రభావంతో నవంబర్ 28 నుంచి ఉత్తర కోస్తాంధ్ర జిల్లాల్లో వ%ర్ఘుఅఎం%్షల ఉధృతి గణనీయంగా పెరుగుతుందని %×వీణ% హెచ్చరించింది. ముఖ్యంగా శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ ప్రాంతాల్లో గురువారం నుంచి వర్షాలు మొదలై శనివారం, ఆదివారం గరిష్ఠ స్థాయికి చేరతాయని అంచనా.ఇప్పటికే రాష్ట్రంలోని రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు మొదలయ్యాయి. ఈ రోజు (నవంబర్ 23) ప్రకాశం, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, కర్నూలు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో చెదురుమదురు నుంచి మోస్తేరు వర్షాలు పడతాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ అథారిటీ (%ఝూాణపీూ%) ప్రకటించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జడివానలు కురిసే అవకాశం కూడా ఉంది. మత్స్యకారులకు ఇప్పటికే హెచ్చరికలు జారీ అయ్యాయి. నవంబర్ 27 వరకు ఉత్తర తమిళనాడు-దక్షిణ ఆంధ్ర తీరం వెంబడి సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, గంటకు 45-55 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని %×వీణ% తెలిపింది. తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రభుత్వం భరోసా ఇచ్చింది.



# ఇందిరమ్మ ఇంటికి వితంతువుతో భూమి పూజ

**నమస్తే హైదరాబాద్ :** కొల్లాపూర్/పాన్‌గల్, నవంబరు23 సమాజంలో ప్రతీ ఒక్కరు మూఢ నమ్మకాలు, దురాచారాలను విడనాడాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని మాచినేనిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చెందిన లక్ష్మీ దేవమ్మ కుమారుడు రాముడు పేరుతో ఇందిరమ్మ ఇల్లు మంజూరయింది. అతడి భార్య గర్భిణి కావడంతో పూజలో పాల్గొనలేదు. దీంతో రాముడు తల్లి లక్ష్మీదేవమ్మను భూమి పూజ చేయాలని మంత్రి జూపల్లి కోరారు. ఆమె వితంతువు అని మంత్రికి చెప్పడంతో.. ఇలాంటి దురాచారాలను కొనసాగించడం మంచిది కాదని చెప్పారు. వృద్ధురాలు లక్ష్మీదేవమ్మతో కొబ్బరికాయ కొట్టించి, ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేయించారు. వారి కుటుంబానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఇంటి బేస్‌మెంట్ నిర్మాణానికి మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష రుణం మంజూరు చేయాలని సెర్ప్ అధికారులను ఆదేశించారు. కాగా, మహిళలు అనవసర ఆర్భాటాలకు పోయి రూ.లక్షలు ఖర్చు చేయొద్దని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా.. పట్టు చీర, పట్టు పంచె, ఫంక్షన్లు అని పోటాపోటీగా రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు.

# సినిమా




## ప్రభాస్ 'స్పిరిట్' సినిమాతో ఆ ఇద్దరు టాలీవుడ్ స్టార్స్ వారసుల ఎంట్రీ.

పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ నటిస్తోన్న సినిమాల్లో స్పిరిట్ కూడా ఒకటి.అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ తో పాన్ ఇండియా డైరెక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్న సందీప్ రెడ్డి వంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. బాలీవుడ్ హీరోయిన్, యానిమల్ బ్యూటీ తృప్తి దిమ్రీ ఇందులో హీరోయిన్ గా నటిస్తోంది. . ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో ఈ చిత్రం అధికారికంగా లాంచ్ అయింది. హీరో ప్రభాస్, హీరోయిన్ తృప్తి దిమ్రితో పాటు టీమ్ అంతా హాజరయ్యారు. అలాగే మెగాస్టార్ చిరంజీవి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ విషెస్ చెప్పారు. కాగా కొన్ని రోజుల నుంచి స్పిరిట్ సినిమా గురించి కొన్ని రూమర్స్ వినిపిస్తున్నాయి. మాస్ మహారాజా రవితేజ కొడుకు, డైరెక్టర్ త్రివిక్రమ్ కుమారుడు స్పిరిట్ సినిమాలో భాగం కానున్నారని ప్రచారం జరుగుతోంది. ఇది నిజమా? కాదా? అని నెట్టింట తీవ్ర చర్చ జరుగుతోంది. ఇప్పుడీ విషయంపై ఫుల్ క్లారిటీ వచ్చేసింది.

స్పిరిట్ సినిమా షూటింగ్ లాంచ్ పూర్తయిన తర్వాత అందరూ కలిసి సరదాగా ఒక ఫొటో దిగారు. డైరెక్షన్ డిపార్ట్ మెంట్ కూడా సరదాగా ఒక ఫొటో తీసుకుంది. అందులో హీరో రవితేజ కొడుకు మహాధన్, దర్శకుడు త్రివిక్రమ్ కొడుకు రిషి కూడా కనిపించారు. దీంతో కొన్నాళ్ల క్రితం నుంచి వస్తోన్న రూమర్లు నిజమేనని క్లారిటీ వచ్చింది. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ వారసుడు తనలానే డైరెక్టర్ అవ్వడంలో ఆశ్చర్యమేమీ లేదు కానీ.. హీరో రవితేజ కొడుకు మాత్రం దర్శకత్వం వైపు రావడం ఆసక్తికరంగా అనిపిస్తుంది. వీరిద్దరూ స్పిరిట్ సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్లుగా పనిచేయనున్నారని సమాచారం.








## పోషకాల గని బెల్లం.

బెల్లం ఆరోగ్యానికి చాలా మంచిది. తియ్యటి బెల్లంలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలతో సమృద్ధిగా లభిస్తాయి. వీటితో పాటు, ఇందులో విటమిన్లు బి-కాంప్లెక్స్, సి, డి2, ఇ పుష్కలంగా ఉంటాయి. కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, బి-కాంప్లెక్స్, విటమిన్లు సి, డి2, ఇ లతో సమృద్ధిగా ఉంటుంది. దీన్ని తరచుగా తినడం వల్ల శరీరానికి చాలా మేలు జరుగుతుంది. ఇవి శరీరానికి త్వరగా శక్తిని అందించడంలో సహాయపడతాయి. జీర్ణ సమస్యలు, మలబద్ధకం, ఋతు నొప్పులు, రక్తహీనతకు పూర్వీకులు దీనిని ఉపయోగించారు. బెల్లం రక్తహీనత సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. రెట్టింపు ప్రయోజనాల కోసం బెల్లంను కొన్ని పదార్థాలతో కలిపి తీసుకోవచ్చని నిపుణులు అంటున్నారు.

నువ్వులు, బెల్లం కలిపి తీసుకోవడం వల్ల దగ్గు, జలుబు, జ్వరం సమస్యలు తగ్గుతాయి. పప్పు ధాన్యాలతో కలిపి తినడం వల్ల శరీర శక్తి పెరుగుతుంది. ఆకలిని అదుపులో ఉంచుతుంది. పసుపుతో కలిపి తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మెంతుల పొడితో కలిపి తీసుకుంటే, శరీరంలో జ్వరం, మంట తగ్గుతుంది.

మెంతులతో కలిపి తింటే.. ఇది జుట్టును ఆరోగ్యంగా ఉంచి బూడిద జుట్టును నివారించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. గోండుతో కలిపి తింటే, అది ఎముకల బలాన్ని పెంచుతుంది. పాలిచ్చే తల్లులలో పాల ఉత్పత్తిని పెంచుతుంది. ఆలివ్‌లతో కలిపి తీసుకోవడం వల్ల శరీరం ఫోలిక్ యాసిడ్, ఐరన్‌ను వేగంగా గ్రహించడంలో సహాయపడుతుంది. ఇది చర్మంపై పిగ్మెంటేషన్‌ను కూడా తగ్గిస్తుంది.

బెల్లంను నెయ్యితో కలిపి తీసుకోవడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. ధనియాల పొడితో కలిపి తీసుకుంటే, అది ఋతుస్రావం సమయంలో వచ్చే అధిక రక్తస్రావం, నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే, బెల్లం సోంపుతో కలిపి తినడం వల్ల నోటి దుర్వాసన తొలగిపోయి దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి.



## చలికాలంలో రోజుకు ఎన్ని గుడ్లు తినాలి.

చలికాలం వచ్చిందంటే చాలు, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. వాతావరణం చల్లగా మారడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. వాటిలో ముఖ్యమైంది విటమిన్ డి లోపం. శీతాకాలంలో సూర్యరశ్మి భారీగా తగ్గడం వలన ఈ లోపం మరింత ఎక్కువవుతుంది. అయితే మీ రోజువారీ ఆహారంలో గుడ్లను చేర్చుకోవడం ద్వారా ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. విటమిన్ డి మన శరీరానికి అత్యంత కీలకమైన పోషకం. ఇది ముఖ్యంగా కండరాల వ్యవస్థ, ఎముకల నిర్మాణం పటిష్టంగా ఉండటానికి సహాయపడుతుంది. నాడీ వ్యవస్థ సజావుగా పనిచేయడానికి తోడ్పడుతుంది. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థను నిర్వహించడానికి అవసరం. శీతాకాలంలో విటమిన్ డి లోపిస్తే, కీళ్ల నొప్పులు, బలహీనత, అలసట, జుట్టు రాలడం, మానసిక స్థితిలో మార్పులు వంటి లక్షణాలు కనిపించవచ్చు.పోషకాల గని గుడ్డు

గుడ్లు కేవలం విటమిన్ డి యొక్క అద్భుతమైన మూలం మాత్రమే కాదు.. చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో కూడా సహాయపడతాయి. హెల్త్‌లైన్ ప్రకారం.. గుడ్లలో విటమిన్ డి తో పాటు కొన్ని ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ బి2 , విటమిన్ బి5, విటమిన్ బి6, విటమిన్ బి12, ఫోలేట్, పాస్పరస్, సెలీనియం, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్, జింక్, ప్రోటీన్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్‌లిలి డేటా ప్రకారం, సుమారు 100 గ్రాముల గుడ్డులో 87 మైక్రోగ్రాముల విటమిన్ డి, 12.6 గ్రాముల ప్రోటీన్ మరియు 149 మైక్రోగ్రాముల విటమిన్ ఎ వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి.

మీ వయస్సు ప్రకారం ఎన్ని గుడ్లు తినాలి?

శరీరానికి రోజువారీ అవసరమైన విటమిన్ డి పరిమాణం మీ వయస్సుపై ఆధారపడి ఉంటుందని నేషనల్ హెల్త్ లైబ్రరీ తెలిపింది. మీరు 14 %-% 18 సంవత్సరాల మధ్య ఉంటే, మీకు రోజుకు 15 మైక్రోగ్రాముల విటమిన్ డి అవసరం. మీ రోజువారీ విటమిన్ డి అవసరాన్ని తీర్చడానికి ఒక గుడ్డు సరిపోతుంది. అందువల్ల, మీ వయస్సు ఆధారంగా రోజుకు ఎన్ని గుడ్లు తినాలో తెలుసుకుని, వాటిని మీ ఆహారంలో చేర్చుకోవచ్చు.ముఖ్య గమనిక: గుడ్లు వండే విధానం వాటి నుండి మీరు పొందే విటమిన్ డి, ఇతర పోషకాలను ప్రభావితం చేస్తుందని గుర్తుంచుకోండి.

శాఖాహారులకు ప్రత్యామ్నాయాలు

మీరు శాఖాహారులైతే, విటమిన్ డి అవసరాల కోసం మీ ఆహారంలో పాలు, జున్ను, పెరుగు వంటి పాల ఉత్పత్తులను చేర్చుకోవచ్చు. శీతాకాలంలో గుడ్లను మీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా విటమిన్ డి లోపం నుండి ఉపశమనం పొందడమే కాక వెచ్చదనం, సంపూర్ణ పోషకాలను పొంది ఆరోగ్యంగా ఉండవచ్చు.

## 11 ఏళ్లకే నాన్న దూరం.. అమ్మే కోచ్..

సౌతాఫ్రికా క్రికెటర్ సెన్యురన్ ముత్తుసామి పేరు బహుశా మన భారతీయ క్రికెట్ అభిమానులకు పెద్దగా తెలిసి ఉండకపోవచ్చు. కానీ ఇప్పుడు గౌహతిలో భారత్‌తో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో ఈ ఆటగాడు చేసిన అద్భుతమైన ప్రదర్శనతో ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించాడు. బ్యాటింగ్‌కి చాలా కష్టంగా ఉన్న పిచ్‌పై, ఏడో నంబర్‌లో బ్యాటింగ్‌కి వచ్చి మన స్టార్ బౌలర్లు బుమ్రా, సిరాజ్, కుల్దీప్ యాదవ్ వంటి వారిని ఎదుర్కొని మరీ అద్భుతమైన సెంచరీ సాధించాడు. గెలుపోటములు పక్కన పెడితే, ముత్తుసామి జీవిత ప్రయాణం, ఈ సెంచరీ వెనుక ఉన్న కష్టం, పట్టుదల గురించి తెలుసుకుందాం.సెన్యురన్ ముత్తుసామి స్వతహాగా భారత సంతతికి చెందినవాడు. అతని పూర్వీకులు తమిళనాడులోని నాగాపట్టణం ప్రాంతం నుంచి సౌతాఫ్రికాకు వలస వెళ్లారు. ముత్తుసామి పుట్టి పెరిగింది మాత్రం దర్బన్‌లోనే. చిన్నప్పుడే క్రికెట్ మైదానానికి అతన్ని తీసుకెళ్లి ప్రోత్సహించింది అతని తండ్రే. కానీ ముత్తుసామికి కేవలం 11 ఏళ్ల వయసు ఉన్నప్పుడే తండ్రి మరణించారు. అప్పటి నుంచి ముత్తుసామిని అతని తల్లి వాణి మూడ్లీ ఒంటరిగా పెంచారు. ఆమె తన కొడుకు క్రికెటర్ కావాలనే తండ్రి కలను నెరవేర్చడానికి ఎంతో కష్టపడ్డారు.

ముత్తుసామి తల్లి వాణి కేవలం ఆర్థికంగానే కాకుండా, క్రికెట్ విషయంలోనూ తన కొడుక్కి సాయపడ్డారు. ఆమె ముందుగా క్రికెట్ ఆటను నేర్చుకున్నారు. ఆ తర్వాత తన కొడుకు బ్యాటింగ్, బౌలింగ్ చేస్తున్నప్పుడు వాటిని వీడియోలు తీసి, వాటిని చూసి లోపాలను సరిదిద్దేవారు. ఒక ఛాంపియన్ క్రికెటర్‌ను తయారు చేయడంలో ఆమె చేసిన కృషి చాలా గొప్పది. సౌతాఫ్రికా జాతీయ జట్టుకి తన కొడుకు ఆడాలనేది తండ్రి కన్న కల%ొ% ముత్తుసామి 2019లో భారత్‌పై విశాఖపట్నంలోనే అరంగేట్రం చేసి ఆ కలను నిజం చేశాడు. మళ్లీ ఇప్పుడు అదే భారత్‌పై తన కెరీర్‌లోనే తొలి టెస్ట్ సెంచరీ సాధించడం ఒక చక్కటి కాకతాళీయం.ముత్తుసామి సాధించిన ఈ సెంచరీ కేవలం వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాదు, ఇది పలు రికార్డులను కూడా సృష్టించింది. గత 15 సంవత్సరాలలో భారత్‌లో, ఏడో నంబర్‌లో బ్యాటింగ్‌కి వచ్చి టెస్ట్ సెంచరీ చేసిన ఆటగాళ్లు కేవలం ఇద్దరే. 2019లో క్వింటన్ డి కాక్ తర్వాత ఆ ఘనత సాధించిన రెండో ఆటగాడు ముత్తుసామి.

భారత్‌లో టెస్ట్ సెంచరీ చేసిన దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్లలో, ఆరేళ్ల తర్వాత సెంచరీ చేసిన తొలి ఆటగాడు ముత్తుసామి. అంతకుముందు 2019లో డీన్ ఎల్గార్ ఈ రికార్డును సాధించారు. భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ %-% ఈ మూడు ఆసియా దేశాల్లో 50 ప్లస్ స్కోర్లు సాధించిన కేవలం నాలుగో దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ ముత్తుసామి. అంతకుముందు టెంబా బావుమా, మార్క్ బౌచర్, గ్రేమ్ స్మిత్ మాత్రమే ఈ ఘనత సాధించారు. మొత్తంగా తండ్రి కలను మోస్తూ, తల్లి ప్రోత్సాహంతో సెన్యురన్ ముత్తుసామి ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో తనదైన ముద్ర వేస్తున్నాడు. అతని స్ఫూర్తిదాయక ప్రయాణం ఎందరికో ఆదర్శం.



## అదో బుర్ర లేని జట్టు..

ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌ల మధ్య జరుగుతున్న ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్‌ను ఇంగ్లాండ్ ఓడిపోవడంతో ఆ జట్టుపై మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన జట్టు ప్రదర్శనపై ఏమాత్రం దాపరికాలు లేకుండా విమర్శలు గుప్పించిన వాన్, ఈ ఓటమి ప్రభావం చాలా కాలం పాటు ఉంటుందని హెచ్చరించారు. పెర్త్ లో ఇంగ్లాండ్‌కు ఎదురైన ఈ అవమానకరమైన ఓటమి జట్టును తీవ్రంగా నష్టపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.కాయో స్పోర్ట్స్‌తో మాట్లాడిన మైఖేల్ వాన్.. తమ జట్టు ఆట తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "ఈ ఓటమి ఇంగ్లాండ్‌ను భారీగా దెబ్బతీస్తుంది. ఇది వారిని డ్యామేజ్ చేస్తుంది. అసలు ఏం జరిగిందో కెప్టెన్ బెన్ స్టోక్స్‌కు కూడా అర్థం కావడం లేదు. కేవలం నాలుగున్నర గంటల క్రికెట్ గురించి మాట్లాడుతున్నాం. ఆ సమయంలో వారు డామినేటింగ్ పొజిషన్‌లో లేకపోయినా, కనీసం గేమ్‌పై కంట్రోల్ ఉంచుకోవచ్చు కదా. ఆస్ట్రేలియాను ఓడించడానికి వారికి నిజంగా అవకాశం ఉంది. కానీ వారు ఇన్నింగ్స్ చివర్లో కేవలం 12 పరుగులకే 5 వికెట్లు కోల్పోయారు" అని వాన్ విశ్లేషించారు.

"వారికి నిజంగా పోటీ పడటానికి కావలసిన టూల్స్ ఉన్నాయి, కానీ మీరు మెదడు లేకుండా పోటీ పడలేరు. వారు ఆడిన విధంగా ఒకే స్టైల్‌లో ఆడటం సరికాదు అందుకే వారు త్వరగా ఓడిపోయారు" అని వాన్ తీవ్రంగా విమర్శించారు. వాన్ విమర్శలపై స్పందించిన ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, తమ దూకుడు విధానం అంటే బజ్‌బాల్?ను సమర్థించుకున్నాడు. కఠిన పరిస్థితుల్లో బౌలర్లను ఎదుర్కొని, వారిని వారి లెంగ్త్ నుంచి తప్పించే ధైర్యం చేసిన ఆటగాళ్లకే ఈ మ్యాచ్‌లో విజయం దక్కిందని స్టోక్స్ అభిప్రాయపడ్డాడు.అయితే, బజ్‌బాల్ క్రికెట్‌తో ప్రత్యర్థి జట్లను ఓడించడంలో పేరుగాంచిన ఇంగ్లాండ్‌ను, ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ట్రావిస్ హెడ్ అదే తరహా దూకుడు సెంచరీతో ఓడించాడు. ట్రావిస్ హెడ్ విజృంభించినప్పుడు అతన్ని ఆపడానికి కెప్టెన్ స్టోక్స్ లేదా టీమ్ మేనేజ్‌మెంట్ వద్ద ఎలాంటి ఆల్టర్నేటివ్ ప్లాన్ లేకపోవడం ఇంగ్లాండ్‌కు పెద్ద లోటుగా మారింది. ఇంగ్లాండ్ ప్లాన్ చేసేలోపే హెడ్ మ్యాచ్‌ను ముగించేశాడు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..